



# ప్రజా వాయిస్

PRAJA VOICE ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక: 68 | ఎడిటర్: మేనం శ్యామ్ | శనివారం 26-09-2026 | పేజీలు: 10



## సిరా చుక్క

ఉన్నోనికి ధానమేంది
లేనోనికి భోనమేంది
ఉండి లేని బతుకులకు
ఉగాధే పండుగ
ఆ రుచులు జీవితమంతా నిండుగ
కాయ కష్టం కరువాయె
"కాయ"మేమో బరువాయె
సౌభాగ్యం ఎంతున్నా
ఆరోగ్యం కరువాయె.
పేదవాని జీవితం "కధనం"
పెద్దవాని జీవితం "మధనం"
కధనం మధనం కసరత్తులు
చివరి పలితం అగరొత్తులు.
జీవితమంతా ఆశల గోల
చిరకాలం పేరాశల లీల.
ధానం ధర్మం పేరుకే ఏలా
ధన్య జీవితం గడిపితె పోలా !
మనుషులం మరమనుషులవుతున్నం
ధర్మం మర్మం మరిచి
చరిత్ర హీనులవుతున్నం.

మీ .... రాజి రెడ్డి శీలం...
ఇనుగుర్తి...



# గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి.!



- ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్-4 వద్ద మహాగణపతి నిమజ్జనం
- లంబోదరుడిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు
- అప్పర్ ట్యాంక్‌బండ్‌పై 12 క్రేన్లతో నిమజ్జన ప్రక్రియ
- 58 సీసీటీవీ కెమెరాలతో పోలీసుల పటిష్ఠ నిఘా
- ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12 వరకు 479 విగ్రహాల నిమజ్జనం

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** హైదరాబాద్‌లో ప్రసిద్ధ ఖైరతాబాద్ పంచముఖ సంకటహర మహాగణపతి గంగమ్మ ఒడికి చేరుకున్నారు. ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్–4 వద్ద మహాగణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ముందు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. మహాగణపతిని చివరిసారిగా దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

### ట్యాంక్‌బండ్‌పై ఘనంగా నిమజ్జనం



**భక్త జనసంద్రంగా ట్యాంక్‌బండ్**

ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలు భక్త జనసంద్రంగా మారాయి. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సెక్రటేరియట్ సౌత్‌ఈస్ట్ మార్గంలో భక్తులు

మిగతా 2లో

# తెలంగాణలో కొత్తగా 200 జూనియర్ సివిల్ కోర్టులు.!

- కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం
- కేసుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం
- తొలిదశలో 200 అదనపు కోర్టుల ఏర్పాటుకు ఆమోదం
- మొత్తం 594 కొత్త కోర్టులు ఏర్పాటు చేయాలని హైకోర్టు ప్రతిపాదన
- రంగారెడ్డి జిల్లాకు అత్యధికంగా 30 కోర్టులు
- మేడ్చల్-మల్కాజిగిరికి 25.. హైదరాబాద్‌కు 16 కోర్టులు




**ప్రజా వాయిస్, హైదరాబాద్:** రాష్ట్రంలో న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు కేసుల విచారణను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 200 అదనపు జూనియర్ సివిల్ జడ్జి–కమ్–అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి బీ. పాపిరెడ్డి, ఆర్థిక శాఖ ఆమోదంతో జీవో ఎంఎస్ నంబర్ 59ను జారీ చేశారు.

**594 కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదన**

రాష్ట్రంలో పెరుగుతున్న కేసుల భారాన్ని తగ్గించేందుకు మొత్తం 594 కొత్త కోర్టులను ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ విజిలెన్స్ ప్రభుత్వానికి ప్రతిపాదించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం తొలిదశలో 200 కోర్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త కోర్టుల ఏర్పాటుతో పెండింగ్ కేసుల విచారణ వేగవంతం కానుంది.

**రంగారెడ్డికి అత్యధికంగా 30 కోర్టులు**

కొత్తగా మంజూరైన కోర్టుల్లో

మిగతా 2లో

# రూ.2.1 కోట్ల లావాదేవీలు.. ఎమ్మెల్యే గాంధీకి ఈడీ నోటీసులు.!

- సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో సమన్లు
- సెప్టెంబర్ 27న విచారణకు హాజరు కావాలని ఆదేశం
- రూ.2.1 కోట్ల లావాదేవీలపై వివరాలు సేకరించనున్న అధికారులు
- ఇప్పటివరకు 56 బ్యాంకు ఖాతాలు సీజ్
- గతంలో రూ.161 కోట్లు.. మరో విడతలో రూ.12.6 కోట్ల ఆస్తుల అటాచ్

2లో



# రాష్ట్రవ్యాప్తంగా 88 వేల గణేశ విగ్రహాల నిమజ్జనం.!

- 25,500 ఇంకా మిగిలే
- రాష్ట్రంలో 1.24 లక్షల విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు గుర్తింపు
- గతేడాదితో పోలిస్తే అదనంగా 8 వేల విగ్రహాలు
- హైదరాబాద్‌లో రాత్రి 7 గంటల వరకు 31,765 విగ్రహాల నిమజ్జనం
- నగరంలో 25 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు
- నిమజ్జన వేడుకల్లో ఇప్పటి వరకు 26 మంది గాయాలు
- పలుచోట్ల విషాద ఘటనలు



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ కీలక వివరాలు వెల్లడించారు. ఐసీసీసీ, డీజీపీ కార్యాలయం నుంచి నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. జియో ట్యాగింగ్, సంబంధిత పోర్టల్‌లో నమోదైన వివరాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ ప్రదేశాల్లో 1,24,000 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు గుర్తించామని చెప్పారు.


**గతేడాది కంటే 8 వేల విగ్రహాలు అధికం**

గతేడాదితో పోలిస్తే ఈసారి సుమారు 8 వేల విగ్రహాలు అదనంగా ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు. గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని.. ఇప్పటివరకు 88 వేల విగ్రహాల

మిగతా 2లో

# రూ.32.28 కోట్ల జీఎస్టీ మోసం.!

- ముషీరాబాద్‌కు చెందిన మాస్టర్‌మైండ్ అరెస్ట్
- బోగస్ సంస్థల పేరుతో నకిలీ ఇన్వాయిస్‌ల సృష్టి
- సరుకులు తీసుకోకుండానే అక్రమంగా ఐటీసీ పొందిన ముఠా
- రద్దైన జీఎస్టీ నమోదులున్న సంస్థల నుంచి ఇన్వాయిస్‌లు
- ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసిన సెంట్రల్ జీఎస్టీ అధికారులు
- నిందితుడికి 14 రోజుల న్యాయస్థాన కస్టడీ




# 'ది ప్యారడైజ్'పై పొలిటికల్ రచ్చ.!

- కేసీఆర్ పోలికల పాత్రతో కొత్త చర్చ
- సెప్టెంబర్ 24న విడుదలైన నాని 'ది ప్యారడైజ్'
- ప్రియదర్శి పోషించిన శంకరన్న పాత్రపై ఆసక్తికర చర్చ
- కేసీఆర్‌ను పోలిన హావభావాలు, యాస, మాటతీరుపై సామాజిక మాధ్యమాల్లో చర్చ
- సినిమాపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల భిన్న ప్రచారాలతో రాజకీయ వేడి
- తెరపై కేసీఆర్ పోలికల పాత్రను ఎలా చూపించారన్న దానిపై ఆసక్తి

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** నాని నటించిన 'ది ప్యారడైజ్' సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా కథ, నటీనటుల ప్రదర్శనపై చర్చతో పాటు.. తెలంగాణ రాజకీయ నేపథ్యాన్ని గుర్తు చేసే కొన్ని పాత్రలు, సన్నివేశాలు ఇప్పుడు రాజకీయ చర్చకు దారితీశాయి. ముఖ్యంగా ప్రియదర్శి పోషించిన ఎమ్మెల్యే శంకరన్న పాత్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పోలి ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది. పలు కథనాలు కూడా ఈ పాత్ర హావభావాలు, మాటతీరు కేసీఆర్‌ను గుర్తు చేస్తున్నట్లు పేర్కొన్నాయి.

**కేసీఆర్‌ను పోలిన శంకరన్న**

సికింద్రాబాద్ ప్రాంతాన్ని నేపథ్యంగా చేసుకున్న ఈ కాల్పనిక కథలో సవారీ తెగ గుర్తింపు కోసం పోరాడే అంశం కనిపిస్తుంది. ఆ వర్గానికి అండగా నిలిచే ఎమ్మెల్యే శంకరన్న పాత్రలో ప్రియదర్శి నటించారు. పాత్ర రూపం, తెలంగాణ యాస, శరీర భాష, సంభాషణల తీరు కేసీఆర్‌ను పోలి ఉన్నాయంటూ ప్రేక్షకుల నుంచి స్పందనలు వస్తున్నాయి.

**సామాజిక మాధ్యమాల్లో హోరాహోరీ**

సినిమా విడుదలకు ముందు కూడా రాజకీయ నేతలను పోలిన పాత్రలపై చర్చ సాగింది. విడుదల తర్వాత ప్రియదర్శి పాత్ర మరింతగా దృష్టిని ఆకర్షించడంతో సామాజిక మాధ్యమాల్లో అనుకూల, ప్రతికూల వ్యాఖ్యలు కనిపిస్తున్నాయి. కొందరు బీఆర్ఎస్ అభిమానులు ఈ పాత్రను కేసీఆర్ రాజకీయ ప్రతిరూపంగా అభివర్ణిస్తుండగా.. మరికొందరు సినిమా పాత్రలను ప్రస్తుత రాజకీయాలకు అన్వయిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు.

**ఎన్టీఆర్ ప్రస్తావన కూడా**

'ది ప్యారడైజ్'లో కేసీఆర్‌ను పోలిన పాత్రతో పాటు దివంగత ఎన్టీఆర్‌ను గుర్తు చేసే పాత్ర, ప్రస్తావనలు కూడా ఉన్నట్లు కథనాలు పేర్కొన్నాయి. వాస్తవ రాజకీయ, సాంస్కృతిక వ్యక్తుల పోలికలను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కల్పిత కథలో భాగంగా ఉపయోగించినట్లు తెలుస్తోంది.




**సినిమా చుట్టూ రాజకీయ చర్చ**

'ది ప్యారడైజ్' విడుదలకు ముందు నాని ప్రత్యేక ప్రదర్శనకు అనుమతి కోరిన విషయం కూడా చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి నాని చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వం, పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తాజాగా సినిమాలోని రాజకీయ పోలికలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల్లో భిన్న వ్యాఖ్యలు వినిపిస్తుండటంతో 'ది ప్యారడైజ్' సినిమా కంటే దానిలోని రాజకీయ సూచనలపైనే తెలంగాణలో చర్చ ఎక్కువగా సాగుతోంది.

# యూపీలో తయారవుతున్న బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు.!

- లఖ్నవూలో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులపై అమిత్ షా వ్యాఖ్యలు
- అమేథీలో తయారవుతున్న ఏకే-203 తుపాకుల ప్రస్తావన
- యూపీ రక్షణ పారిశ్రామిక కారిడార్‌లో పెట్టుబడులపై వెల్లడి
- గ్రేటర్ నోయిడాలో యూపీ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభం
- సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఐదు రోజుల పాటు ప్రదర్శన

2లో





# గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి.!



**మొదటి పేజీ తరువాయి**

పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. అప్పర్ ట్యాంక్‌బండ్‌పై కూడా అత్యంత కోలాహలంగా నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి.

**12 క్రేన్లతో నిమజ్జనం**

జంట నగరాల నుంచి భారీగా గణేశ విగ్రహాలు అప్పర్ ట్యాంక్‌బండ్‌కు తరలివస్తున్నాయి. మొత్తం 12 క్రేన్ల ద్వారా నిమజ్జన ప్రక్రియ కొనసాగుతోంది. ప్రతి క్రేన్ వద్ద ఒక ఎస్‌ఐతో పాటు ఐదుగురు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.

**58 సీసీటీవీలతో పటిష్ఠ నిఘా**

నిమజ్జన ప్రాంతంలో భద్రత కోసం పోలీసు నియంత్రణ కేంద్రం ద్వారా 58 సీసీటీవీ కెమెరాలతో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు పూర్తయ్యేలా అప్పర్ ట్యాంక్‌బండ్‌పై భారీగా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. 25 నేర నిరోధక బృందాలు, 10 మహిళా భద్రతా బృందాలు కూడా విధుల్లో ఉన్నాయి.

**12 గంటల వరకు 479 విగ్రహాల నిమజ్జనం**

ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అప్పర్ ట్యాంక్‌బండ్‌పై 479 గణేశ విగ్రహాల నిమజ్జనం పూర్తయినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా పెద్ద సంఖ్యలో విగ్రహాలు తరలిరానున్న నేపథ్యంలో నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

## తెలంగాణలో కొత్తగా 200 జూనియర్ సివిల్ కోర్టులు.!

**మొదటి పేజీ తరువాయి**




అత్యధికంగా రంగారెడ్డి జిల్లాకు 30 కేటాయించారు. రాజేంద్రనగర్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, హయత్‌నగర్, చేవెళ్ల, షాద్‌నగర్, ఆమనగల్, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు.

**మేడ్చల్‌కు 25.. హైదరాబాద్‌కు 16**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు 25 కొత్త కోర్టులు మంజూరయ్యాయి. మల్కాజిగిరి, ఉప్పల్, మేడ్చల్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లోని సిటీ సివిల్, సెషన్స్ కోర్టుల పరిధిలో 16 అదనపు కోర్టులు ఏర్పాటు కానున్నాయి.

**ఇతర జిల్లాలకు కేటాయింపులు**

నల్గొండకు 10, ఖమ్మం, సంగారెడ్డి జిల్లాలకు చెరో 8, కరీంనగర్, సూర్యాపేట జిల్లాలకు చెరో 7 కోర్టులు మంజూరయ్యాయి. నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు చెరో 6, సిద్దిపేట, మంచిర్యాల జిల్లాలకు చెరో 5 కోర్టులు కేటాయించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలకు కలిపి 12 కొత్త కోర్టులు ఏర్పాటు చేయనున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 88 వేల గణేశ విగ్రహాల నిమజ్జనం.!

**మొదటి పేజీ తరువాయి**

నిమజ్జనం పూర్తయిందని వెల్లడించారు. ఒక్కరోజులోనే 6,350 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు చెప్పారు. ఇంకా సుమారు 25,500 విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉందన్నారు.

**హైదరాబాద్‌లో 25 వేల మంది పోలీసులతో బందోబస్తు**

హైదరాబాద్‌లో నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టిందని సీవీ ఆనంద్ తెలిపారు. నగరవ్యాప్తంగా సుమారు 25 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన ప్రాంతాలు, చెరువులు, కీలక కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించేందుకు ఏరియల్ సర్వే కూడా నిర్వహించినట్లు వెల్లడించారు.

**రాత్రి 7 గంటల వరకు 31,765 విగ్రహాలు నిమజ్జనం**

హైదరాబాద్‌లో రాత్రి 7 గంటల వరకు 31,765 విగ్రహాలు నిమజ్జనం అయినట్లు డీజీపీ తెలిపారు. రేపు ఉదయం వరకు నిమజ్జన కార్యక్రమాలు కొనసాగే అవకాశం ఉందన్నారు. రాబోయే గంటల్లో పెద్ద సంఖ్యలో విగ్రహాలు తరలిరానున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, నిమజ్జన ప్రాంతాల్లో రద్దీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

**నిమజ్జన వేడుకల్లో విషాద ఘటనలు**

వినాయక నిమజ్జన వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు చోటుచేసుకున్నాయని డీజీపీ తెలిపారు. బందోబస్తులో ఉన్న ఓ ఎస్సై ప్రమాదంలో మృతి చెందగా.. పఠాన్‌చెరువులో ఆరుగురు యువకులు, ఖైరతాబాద్, నిర్మల్‌లో ఒక్కొక్కరు మృతి చెందినట్లు వెల్లడించారు. డీజే శబ్దాల కారణంగా గుండెపోటుకు గురై మరో వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల్లో మొత్తం 26 మంది గాయపడగా.. మల్కాజ్‌గిరిలో 16 మంది గాయపడినట్లు చెప్పారు.

**బైంసాలో ప్రశాంతంగా నిమజ్జనం**

రాష్ట్రవ్యాప్తంగా ఆరు విడతల్లో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని సీవీ ఆనంద్ తెలిపారు. బైంసాలో హిందూ, ముస్లింలు కలిసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారని వెల్లడించారు. మిగిలిన విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని చెప్పారు.



## రేవంత్‌రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు.!

- కేరళలో ఘన సత్కారం
- ఆర్యదాన్ ముహమ్మద్-2026 పురస్కారం అందుకున్న తెలంగాణ సీఎం
- నిలంబూరులో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానం
- కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న రేవంత్‌రెడ్డి
- రైతులు, బీసీలు, సామాన్య ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు గుర్తింపు
- రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సత్కారం

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేరళకు చెందిన ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' పురస్కారాన్ని ప్రదానం చేసింది. కేరళలోని నిలంబూరులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.

**సంక్షేమ కార్యక్రమాలకు గుర్తింపు**

తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు, నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకుని రేవంత్‌రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ తెలిపింది. ప్రజాస్వామిక విలువల పట్ల ఆయన నిబద్ధతను కూడా ఎంపిక కమిటీ ప్రస్తావించింది.

**ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకంగా**

కేరళకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకంగా ఈ పురస్కారాన్ని ఫౌండేషన్ అందిస్తోంది. ప్రజా సేవ, సంక్షేమం, ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పనిచేసే వారిని ప్రతి ఏటా ఈ అవార్డుతో సత్కరిస్తోంది. ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగుసార్లు కేరళ ప్రభుత్వంలో మంత్రిగా, ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.

**రూ.లక్ష నగదు.. ప్రశంసాపత్రం'**

ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డులో భాగంగా రూ.లక్ష నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్ ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకోపన్యాసం చేశారు.

**నిలంబూరులో అవార్డు ప్రదానం**

ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని నిలంబూరులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ మంత్రి ఏపీ అనిల్‌కుమార్, రచయిత, మేధావి కల్పెట్ట నారాయణన్ అవార్డు ఎంపిక కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

## యూపీలో తయారవుతున్న బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు.!



**ప్రజా వాయిస్, న్యూఢిల్లీ:** లఖ్నవూలో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులతో పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు వచ్చాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. అమేఠీలో తయారవుతున్న ఏకే-203 తుపాకులతో నక్సలైట్లు, ఉగ్రవాదులకు కూడా కంటిమీద కునుకు లేకుండా పోయిందని అన్నారు. గ్రేటర్ నోయిడాలో శుక్రవారం ప్రారంభమైన ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో ఆయన మాట్లాడారు.

**ఆరు ప్రాంతాల్లో రక్షణ ఉత్పత్తులు**

ఉత్తరప్రదేశ్ రక్షణ పారిశ్రామిక కారిడార్‌లోని ఝాన్సీ, చిత్రకూట్, లఖ్నవూ, ఆగ్రా, అలీగఢ్, కాన్పూర్ ప్రాంతాల్లో పెట్టుబడులు వస్తున్నాయని అమిత్ షా తెలిపారు. దేశంలో రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ విస్తరిస్తోందని పేర్కొన్నారు. లఖ్నవూలోని బ్రహ్మోస్ కేంద్రంలో క్షిపణుల సమీకరణ, అనుసంధానం, పరీక్షలు జరుగుతున్నాయి.

**భారత్ ఆర్థిక పురోగతిపై వ్యాఖ్యలు**

అంతర్జాతీయంగా సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ ఆర్థికంగా పురోగమిస్తోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదిరాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో 2017 తర్వాత శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడిందని, రాష్ట్ర ప్రభుత్వం మాఫియా కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసిందని ఆయన పేర్కొన్నారు.

**వాణిజ్య ప్రదర్శనకు భారీ స్పందన**

గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్‌లో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు యూపీ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన జరుగుతోంది. ఈ ప్రదర్శనలో తయారీదారులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఎగుమతిదారులు, చేతివృత్తుల వారు, నూతన సంస్థలు, అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొంటున్నారు. 2,400కు పైగా ప్రదర్శకులు, 85 దేశాల నుంచి 550కు పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

**ప్రపంచ మార్కెట్లే లక్ష్యం**

ఉత్తరప్రదేశ్ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు చేరువ చేయడం, స్థానిక సంస్థలకు కొత్త వ్యాపార అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. రక్షణ, వ్యవసాయం, వాహనాలు, సమాచార సాంకేతికత, ఆరోగ్యం, పర్యాటకం, పునరుత్పాదక ఇంధనం తదితర రంగాలకు చెందిన ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు.



## రూ.39 లక్షలకు బాలాపూర్ గణేశుడి లడ్డూ.!

- సామ ప్రణీత్ రెడ్డికి దక్కిన 21 కిలోల లడ్డూ
- గతేడాది రూ.35 లక్షలు.. ఈసారి మరో రూ.4 లక్షలు పెరుగుదల
- లడ్డూ కోసం తొమ్మిది మంది దరఖాస్తు
- వేలంలో పాల్గొన్న ఐదు కంపెనీలు
- లడ్డూ వేలం అనంతరం నిమజ్జన ఊరేగింపు ప్రారంభం

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** భాగ్యనగరంలో ప్రత్యేక గుర్తింపు పొందిన బాలాపూర్ గణేశుడి లడ్డూ ఈసారి రూ.39 లక్షలకు అమ్ముడైంది. అర్బన్ గ్రూప్‌కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి వేలం పాటలో 21 కిలోల లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది రూ.35 లక్షలు పలికిన లడ్డూ ధర ఈసారి రూ.4 లక్షలు పెరిగింది.

**తొమ్మిది మంది పోటీ**

బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఈసారి మొత్తం తొమ్మిది మంది దరఖాస్తు చేసుకున్నారు. మర్రి రవికిరణ్ రెడ్డి, కేవీఏ ఫ్లవర్ మర్చంట్‌కు చెందిన కందాడ శాలిని వీరేందర్ రెడ్డి, కంచర్ల శివా రెడ్డి, ది సుషీ కోకు చెందిన సామ దయానంద్ రెడ్డి, సామ వరణంద్ రెడ్డి, జీఎన్ఆర్ డెవలపర్స్‌కు చెందిన గడ్డం నవీన్ రెడ్డి, శ్రీకాంత్, పీఎస్‌కే గ్రూప్, ఇబ్రాం ప్రత్యూష్ వేలంలో పాల్గొన్నారు.

**కంపెనీల నుంచి ఆసక్తి**

లడ్డూ వేలంలో ఐదు కంపెనీలు పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచింది. లడ్డూను దక్కించుకునేందుకు విదేశాల్లో ఉంటున్న భారతీయులు కూడా బాలాపూర్‌కు తరలివచ్చారు. చివరకు అర్బన్ గ్రూప్‌కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి రూ.39 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.

**రూ.450 నుంచి రూ.39 లక్షలకు**

బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం 1994లో ప్రారంభమైంది. తొలిసారి నిర్వహించిన వేలంలో లడ్డూ రూ.450కు అమ్ముడైంది. అప్పటి నుంచి ఏటా లడ్డూ ధర పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది రూ.39 లక్షలకు చేరింది. లడ్డూను సొంతం చేసుకుంటే సుఖసంతోషాలతో పాటు సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

**హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం**

లడ్డూ వేలం ముగిసిన అనంతరం బాలాపూర్ గణేశుడి నిమజ్జన ఊరేగింపు ప్రారంభమైంది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటుండగా.. బాలాపూర్ వినాయకుడిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయనున్నారు.

## రూ.2.1 కోట్ల లావాదేవీలు.. ఎమ్మెల్యే గాంధీకి ఈడీ నోటీసులు.!

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నెల 27న విచారణకు హాజరు కావాలని సమన్లలో పేర్కొన్నారు. సాహితీ ఇన్‌ఫ్రా నుంచి ఎమ్మెల్యేకు సంబంధించిన ఖాతాల ద్వారా జరిగినట్లు పేర్కొంటున్న రూ.2.1 కోట్ల లావాదేవీలపై అధికారులు వివరాలు సేకరించనున్నట్లు సమాచారం. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది.

**రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా**

సాహితీ ఇన్‌ఫ్రా నుంచి అరికెపూడి గాంధీకి సంబంధించిన బ్యాంకు ఖాతాల ద్వారా సుమారు రూ.2.1 కోట్లు బదిలీ అయినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ లావాదేవీల స్వభా వం, ఉద్దేశం, వాటికి సంబంధించిన ఆర్థిక వివరాలపై ఈడీ అధికారులు విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

**ప్రీ-లాంచ్ నిధులపై దర్యాప్తు**

సాహితీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో కొనుగోలుదారుల నుంచి నిధులు సేకరించి, వాటిని దారి మళ్లించారనే ఆరోపణలపై తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ ఆరోపణల ఆధారంగానే ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. నిధులను సంస్థకు సంబంధించిన వ్యక్తులు, కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది.

**రూ.173.6 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్**

ఈ కేసులో ఇప్పటివరకు 56 బ్యాంకు ఖాతాలను అధికారులు సీజ్ చేసినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. గతంలో రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేయగా.. మరో విడతలో రూ.12.6 కోట్ల విలువైన ఆస్తులను కూడా అటాచ్ చేశారు. దీంతో మొత్తం అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.173.6 కోట్లుగా ఉన్నట్లు సమాచారం.

**ఎండీ లక్ష్మీనారాయణ అరెస్టు**

సాహితీ ఇన్‌ఫ్రా కేసులో సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణను 2024లో ఈడీ అరెస్ట్ చేసింది. కేసులో ఆర్థిక లావాదేవీలు, ఆస్తులు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి నోటీసులు జారీ చేయడంతో సెప్టెంబర్ 27న జరిగే విచారణపై ఆసక్తి నెలకొంది.

## రూ.32.28 కోట్ల జీఎస్టీ మోసం.!

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** సికింద్రాబాద్ సీజీఎస్టీ కమిషనరేట్ పరిధిలో భారీ జీఎస్టీ మోసం వెలుగులోకి వచ్చింది. ఉనికిలో లేని, కార్యకలాపాలు నిర్వహించని సంస్థల పేరుతో బోగస్ ఇన్వాయిస్‌లు సృష్టించి అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందుతున్న ముఠా గుట్టును సెంట్రల్ జీఎస్టీ యాంటీ ఎవేజన్ అధికారులు రట్టుచేశారు. ఈ కేసులో ముషీరాబాద్‌కు చెందిన ప్రధాన నిందితుడిని ఈ నెల 24న అరెస్ట్ చేశారు.

**టీఎంటీ బార్లు, స్టీల్ వ్యాపారం పేరుతో మోసం**

టీఎంటీ బార్లు, స్టీల్ పైపులు, ట్యూబుల వ్యాపారం పేరుతో నిందితుడు అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. జీఎస్టీ నమోదులు రద్దైన సంస్థల నుంచి కూడా ఇన్వాయిస్‌లు పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వాస్తవంగా ఎలాంటి సరుకులు కొనుగోలు చేయకుండానే ఈ లావాదేవీలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

**రూ.32.28 కోట్ల అక్రమ ఐటీసీ**

వాస్తవ సరఫరా లేకుండానే రూ.32.28 కోట్ల విలువైన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను నిందితుడు పొందినట్లు అధికారులు గుర్తించారు. చెల్లించాల్సిన పన్ను బకాయిలను చెల్లించకుండా.. బోగస్ ఐటీసీని జీఎస్టీ బకాయిల సర్దుబాటుకు ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది.

**ఫీల్డ్ వెరిఫికేషన్‌లో బోగస్ సంస్థలు**

అధికారులు నిర్వహించిన క్షేత్రస్థాయి తనిఖీల్లో ఇన్వాయిస్‌లు జారీ చేసిన సరఫరాదారులు బోగస్ సంస్థలుగా నిర్ధారణ అయ్యారు. సేకరించిన ఆధారాలు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాల ఆధారంగా ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సెంట్రల్ జీఎస్టీ అధికారులు తెలిపారు.

**14 రోజుల న్యాయస్థాన కస్టడీ**

జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 69 కింద కేసు నమోదు చేసిన అధికారులు నిందితుడిని విధి నిర్వహణలో ఉన్న మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం మేజిస్ట్రేట్ 14 రోజుల న్యాయస్థాన కస్టడీ విధించారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని సెంట్రల్ జీఎస్టీ అధికారులు వెల్లడించారు.



# భారీ వర్షాలకు ఇల్లు కూలి నిరాశ్రయులైనా కుటుంబం

- ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకోలు.

**ప్రజా వాయిస్/ఐనవోలు /వర్ధన్నపేట** ఐనవోలు మండలం పంతిని గ్రామంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన నస్కురి రాజేందర్ కు చెందిన ఇల్లు గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా కూలిపోయింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మట్టి గోడలు తడిసి బలహీనపడి ఒక్కసారిగా కూలిపోయాయి. అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది. అయితే ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు, వంట సామాన్లు, బట్టలు పూర్తిగా బురదలో కలిసిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది.రెక్కాడితే డొక్కాడని కుటుంబం మాది. ఉన్న ఒక్క ఇల్లు కూడా కూలిపోవడంతో రోడ్డున పడ్డాం. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి అని నస్కురి రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.కావున సంబంధిత రెవెన్యూ అధికారులు, ఐనవోలు తహసీల్దార్ స్పందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించి తక్షణ పరిహారం అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్తులు, బాధిత కుటుంబం కోరుతున్నారు.

# వందల ఎకరాల గట్టు దొరసాని భూమి మాయం

- కాస్తులో గిరిజనులు... రికార్డుల్లో రిటైర్డ్ అధికారులు
- తాసిల్దార్ నుంచి ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల వరకు కబ్జాలో
- తమకు న్యాయం చేయాలంటూ గిరిజనుల వేడుకోలు
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన బాధితులు



**ప్రజా వాయిస్ సంగారెడ్డి :** వందల ఎకరాల గట్టు దొరసాని భూమి... ఆమె బతికి ఉందో లేదో తెలియదు... అకస్మాత్తుగా దొరసాని వారసులం అంటూ ప్రత్యక్షమై అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు చేశారు. ఇందుకు కారణం తాసిల్దార్ మొదలుకొని ఐఏఎస్ స్థాయి అధికారుల వరకు అందిన కాడికి దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భూముల పట్టాలు జరుగుతున్న సందర్భంలో ఏకంగా సిఎస్ స్థాయి అధికారులకు కూడా ఈ ప్రాంతంలో భూములు బహుమతిగా ఇచ్చినట్లు విమర్శలు ఉన్నాయి. సాధారణంగా మండల స్థాయి తాసిల్దార్ కైతే ఆరు ఎకరాలు.... పై స్థాయి అధికారులకు 10 ఎకరాలతో పాటు రాష్ట్రస్థాయి అధికారులకు డబ్బులకు కొనుగోలు చేసినట్లుగా సెల్ డిడి చేసి ఇచ్చారు. క్రమంగా వివాదం సద్దుమనగడంతో ఫామ్ హౌస్ లు ఏర్పాటు అయ్యాయి. ఈ ఫామ్ హౌస్ ఎవరిది అంటే ఓ ఐపీఎస్ అధికారిది... ఇది ఎవరిది అంటూ ఒక ఐఏఎస్ అధికారి దంటూ చెప్పుకొస్తున్నారు. ఇక్కడ పని చేసిన తహసీల్దారుల తోపాటు కొంతమంది ఎస్సై లకు సైతం మూడు నుంచి ఐదు ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఈ భూమి అసలు యజమాని పేరు మేరు ఉన్నిస బేగం అని గట్టు దొరసాని భూమి. హిమకు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం గొంగ్లూర్ శివారులో 780 ఎకరాల భూమి ఉంది. వీరి కుటుంబం విదేశాలలో కుటుంబ సమేతంగా స్థిరపడి మరణించినట్లు ఆమె సమీప కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. వారసత్వంగా ఆమెకు కొడుకులు కూతుర్లు లేకపోయినా మియాపూర్ ప్రాంతానికి చెందిన మోబిన్ అనే వ్యక్తిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెరపైకి తీసుకువచ్చారు. బినామీ కరెంటు బిల్లుతో రేషన్ కార్డును, ఆధార్ కార్డులు తయారుచేసి ఈ భూధందా కు దిగారు. దీంతో గత 70 సంవత్సరాలుగా కాస్తులో ఉన్న గిరిజనులు ఒకరి తరువాత ఒకరు తమ భూమి ఇదే అంటూ వచ్చి పోలీసుల బెదిరింపులకు దిగడం... వారు తిరగబడడం... పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయ్యేంతవరకు కూడా వెళ్లాయి. ఇదంతా గత 7 సంవత్సరాలుగా జరుగుతుంది. కానీ బాధితుల పక్షాన పోరాడే వారు రాజకీయ నాయకులు కానీ, గిరిజన సంఘాల నాయకులు కూడా లేకపోవడం దురదృష్టకరం. చివరకు గతంలో శనార్థి తెలంగాణ పత్రిక ఒక్కటి మాత్రమే గిరిజనుల అండగా ఉండి కథనాలను ప్రచురించింది. దీనిపై కక్షగట్టి జర్నలిస్ట్ పై కేసులు కూడా నమోదు చేయించారు. తాజాగా ప్రభుత్వం మారడంతో ఈ ప్రభుత్వమైన తమ భూములను తమకు అప్పగిస్తుందేమో అన్న ఆశతో గిరిజనులు ఎదురుచూస్తున్నారు. అందులో భాగంగానే గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య వచ్చిన సందర్భంలో తమ సమస్యను ఆయనకు వివరించారు . దీనిపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ను చైర్మన్ ఆదేశించినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనాప్పటికీ అధికారం ఎవరిది ఉంటే వారు కబ్జాలకు పాల్పడడం ప్రస్తుత రాజకీయాల్లో కొనసాగుతున్న సంప్రదాయం. ఇప్పటికీ అదే వ్యవహారం కొనసాగుతుందని చెప్పవచ్చు.



# కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో ఫార్మసిస్టుల దినోత్సవం

**ప్రజా వాయిస్, కోరుట్ల:** స్థానిక ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం 'ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వేముల సునీత రాణి, డీడీవో డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ.. వైద్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని, వారు లేనిదే వైద్య సేవలు సంపూర్ణం కావని కొనియాడారు. కాయకల్ప, ఎన్‌క్యూఏఎస్ ప్రమాణాలకు అనుగుణంగా స్టోర్స్, డిస్పెన్సరీని నిర్వహిస్తున్నందుకు ఫార్మసీ విభాగాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ చిలువేరి ఉదయ్ ప్రసాద్, ఫార్మసీ ఆఫీసర్ చిరంజీవిలను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజీ స్పెషలిస్ట్ & సివిల్ సర్జన్ డాక్టర్ సుధారాణి, ఆర్ఎంవో డాక్టర్ వినోద్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్లు, హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్యశ్రీ, ఐసీటీసీ, టీబీ విభాగాల సిబ్బంది, డీఈవోలు, నాలుగో తరగతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై సబ్ కలెక్టర్ సమీక్ష

- ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరాలి

**ప్రజా వాయిస్, కాటారం:** కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మను కాటారం, మల్హర్, పలిమెల, మహాముత్తారం మండలాల ఎంపీడీఓలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా మండలాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై సబ్ కలెక్టర్ ఎంపీడీఓలతో చర్చించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీఓలు బాబు, నిశాంత్, క్రాంతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెబ్బేర్ ఆర్ టి సి బస్టాండ్ సిసి బెడ్ ప్రారంభోత్సవం

**ప్రజా వాయిస్.. వనపర్తి** జాతీయ రహదారి పైన ఉన్న,వందలాది గ్రామాలకు మెయి సెంటర్ అయినా గత పాలకులు (నాయకులు) పట్టించుకున్న పాపాన పోలేదు,కొన్ని దశాబ్దాలుగా ప్రయాణికులు దుమ్ము ధూళితో అవస్థలు పడుతూ ప్రయాణం చేశారుచుట్టుపక్కల ఇండ్ల వాళ్లకి కూడా ఆ బస్సుల వల్ల వచ్చే, దుమ్ము, ధూళి, తో, ఎంతో ఇబ్బందులు గురయ్యారుఇవన్నీ, కష్ట నష్టాలను, దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ చైర్ పర్సన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. మేఘారెడ్డి, వెనక్కి, ముందు, చూడకుండా, చేద్దాం చూద్దాం అనకుండా, వెనువెంటనే, 40 లక్షల రూపాయలును, రెండు రోజుల్లోనే, ప్రొసిడింగ్ ఇచ్చారు, ఆపై టెండర్, వేనువెంటనే, సీసీ బెడ్ చక చక చక చక పనులు జరిగిపోయాయి అని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇప్పుడు చూడముచ్చటగా, హైదరాబాదు బస్టాండ్ లాగా తయారయింది, బస్టాండ్ చూస్తే! శత్రువు కూడా! కృతజ్ఞత భావం, కలుగుతుంది, అని ఆయన అన్నారు. పెబ్బేరు ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.




# అధిక వడ్డీ ఆశ చూపి రూ.12 కోట్లు వసూలు

- నిందితుడు పరారీ
- నిందతుడి కోసం పోలీసుల గాలింపు

**ప్రజా వాయిస్ అచ్చంపేట సెప్టెంబర్ 25** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. సాయినగర్ కాలనీకి చెందిన ఎండీ. సలీం అధిక వడ్డీ ఆశ చూపి పలువురి నుంచి సుమారు రూ.12 కోట్లు వసూలు చేసి పరారయ్యాడని బాధితులు ఆరోపిస్తున్నారు.గురువారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా సలీం కుటుంబంతో సహా ఇంటికి తాళం వేసి వెళ్లిపోయినట్లు బాధితులు తెలిపారు. చాలా రోజులుగా డబ్బులు అడుగుతున్నా ఇస్తానంటూ తప్పించుకుంటూ వచ్చాడని, ఇప్పుడు కనిపించకుండా పోయాడని వారు వాపోయారు.ఈ మోసంపై బాధితులు శేఖర్, వరలక్ష్మి, కవిత, దుర్గాబాయి తదితరులు అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అధిక వడ్డీ వస్తుందని నమ్మించి ఒక్కొక్కరి నుంచి లక్షల్లో వసూలు చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే సలీం ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఎస్సై నరేశ్, సిబ్బంది ఇంట్లో వివరాలు సేకరించి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గుర్తించారు.సలీం ఎంతమంది నుంచి ఎంత మొత్తం వసూలు చేశాడు, ఎంతకాలంగా ఈ దందా నడుపుతున్నాడు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాధితుల సంఖ్య, మోసపోయిన మొత్తంపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.బాధితులు తమ డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని పోలీసులను కోరుతున్నారు. కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.






# హుజూర్‌నగర్‌లో మొదలైన పొలిటికల్ హీట్

- మంత్రి పదవి శాశ్వతం కాదు... ప్రజల తీర్పే అంతిమం
- "వాడు.. వీడు" అంటూ మాట్లాడటం ఏ సంస్కారం?
- అసెంబ్లీలో అడుగుపెట్టనివ్వను.. ఉత్తమ్ కు రఘు బహిరంగ సవాల్

**ప్రజా వాయిస్,హుజూర్‌నగర్ సెప్టెంబర్ 25** రాష్ట్ర భారీ నీటి పారుదల, సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు పిల్లుట్ల రఘు తీవ్రస్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. హుజూర్ నగర్‌లో శుక్రవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే ముందుగా వార్డు మెంబర్, సర్పంచ్, కౌన్సిలర్‌గా గెలవాల్సిన అవసరం లేదన్న కనీస రాజకీయ అవగాహన కూడా ఉత్తమ్‌కు లేకపోవడం విచారకరమని రఘు ఎద్దేవా చేశారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ్ ఓటమి చవిచూస్తే.. ఇకపై ఆయన రాజకీయ ప్రస్థానం ఏ దిశగా సాగుతుందో ప్రజలే నిర్ణయిస్తారని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ ఓడిన తర్వాత వార్డు మెంబర్, సర్పంచ్ లేదా కౌన్సిలర్ పదవులకు పోటీ చేయాల్సిన పరిస్థితి వస్తుందని మరిచిపోవద్దంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### మంత్రి పదవిలో ఉండి ఆ భాష ఏమిటి?

బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశించి 'వాడు.. వీడు' అంటూ మాట్లాడటం సభ్యత, సంస్కారానికి నిదర్శనం కాదని రఘు విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమేనని, అయితే పదవిలో ఉన్న నాయకులు ఉపయోగించే భాష ప్రజలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు.

### రాసి పెట్టుకో.. నిన్ను ఓడించే వరకు నిద్రపోను

ఉత్తమ్ కుమార్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని పిల్లుట్ల రఘు సవాల్ విసిరారు. "రాసి పెట్టుకో ఉత్తమ్.. నిన్ను ఓడించే దాకా నిద్రపోను.. నిన్ను నిద్రపోనీయను" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. హుజూర్‌నగర్‌లో రాజకీయ పోరు మరింత వేడెక్కుతున్న నేపథ్యంలో రఘు వ్యాఖ్యలు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి, న్యాయవాది నగేష్ రాథోడ్, గరిడేపల్లి మాజీ మండలాధ్యక్షుడు కృష్ణ నాయక్, కొణతం లచ్చిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా శ్రీను నాయక్, హుజూర్ నగర్ టౌన్ నాయకులు ముల్కపల్లి రాంబాబు, నేరేడుచర్ల మాజీ మండల అధ్యక్షుడు పంగ శ్రీను, జంపాల వెంకన్న, సర్పంచ్ మచ్చ మురళి, గుగులోత్ హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రిని ఓడించే దిశగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.







# ములుగు జిల్లా ప్రకృతి, చారిత్రక సంపదకు నిలయం

- రామప్ప వారసత్వాన్ని భావితరాలకు అందించాలి
- మంత్రి సీతక్క.

**ప్రజా వాయిస్ ములుగు జిల్లా, సెప్టెంబర్ 25:**/ కాకతీయుల అద్భుత శిల్పకళ, పచ్చని అడవులు, జలపాతాలు, సరస్సులు, గుట్టలు, వాగులతో ములుగు జిల్లా ప్రకృతి, చారిత్రక సంపదకు ప్రత్యేక నిలయంగా ఉందని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయ ప్రాంగణంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గొల్లల గుడి నుంచి రామప్ప దేవాలయం వరకు నిర్వహించిన వారసత్వ నడకను మంత్రి సీతక్క, కలెక్టర్ కలిసి ప్రారంభించారు.

### కాకతీయుల కళా వైభవానికి రామప్ప ప్రతీక:

13వ శతాబ్దంలో నిర్మించిన రామప్ప దేవాలయం కాకతీయుల శిల్పకళా ప్రతిభకు అద్భుత నిదర్శనమని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి మరింతగా పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ వారసత్వ సంపదను కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

### మేడారం నుంచి బొగత వరకు.. ములుగు ప్రత్యేకత:

ములుగు జిల్లాలో విస్తారమైన అటవీ ప్రాంతంతో పాటు మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణతో పాటు చారిత్రక కట్టడాల సంరక్షణను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.

### విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, కళాకారులు నిర్వహించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గేయాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంత్రి సీతక్క బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్, సంపత్ రావు, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, రామప్ప గైడ్ గోరంట్ల విజయ్, పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మ నాయక్, స్థానిక సర్పంచ్ రాజు, అధికారులు, విద్యార్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ వడ్డేపల్లి లో భారీ అగ్ని ప్రమాదం

- అగ్నికి ఆహుతి అయిన సరస్వతి ఎంటర్ప్రైజెస్
- కోట్ల ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** హనుమకొండ జిల్లాలో వడ్డేపల్లి జవహర్ నగర్ క్రాస్ వద్ద భూక్య బద్రు నాయక్ కు సంబంధించిన సరస్వతి ఎంటర్పైజెస్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుంచి అగ్ని పొరలు బయటికి వచ్చి ప్రమాదం సంభవించినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు.వెంటనే అప్రమత్తమైన అగ్ని మాపక సిబ్బంది అధికారి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి నుంచి ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులో తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.విషయం తెలుసుకున్న సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపులో వచ్చేలా చేస్తున్నారు.కోట్ల ఆస్తినట్టం జరిగినట్టు అంచనా సామాన్య గిరిజన కుటుంబం నుంచి మారుమూల తండా నుంచి వచ్చిన భూక్య బద్రు నాయక్ వ్యాపారం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు అందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ నేత ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నేత రాజు నాయక్ వెంటనే చేరుకుని ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ విచారణ చేసి తక్షణమే ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ బద్రునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అమ్రాది కలాన్‌లో పడకేసిన పాలన?

## అడుగునా నిర్లక్ష్యం

- మురుగునీటితో కంపు..
- పెరిగిన పిచ్చి మొక్కలు
- వెలగని వీధి దీపాలు
- నీటి తొట్టెలపై పట్టింపేదీ?
- సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను నిలదీస్తున్న గ్రామస్తులు

**ప్రజావాయిస్/మోమిన్ పేట్:**వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని అమ్రాది కలాన్ గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వీధులు, ఇళ్ల పరిసరాలు, మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో గడ్డి, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో దోమలు, ఈగలు, పాములు, ఇతర విషపూరిత కీటకాల బెడద పెరుగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పారిశుద్ధ్యంపై తక్షణమే దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

### మురుగునీటితో దుర్వాసన.. దోమల బెడద

మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని ప్రజలు అంటున్నారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని, గ్రామంలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

### వెలగని వీధి దీపాలతో రాత్రివేళ ఇబ్బందులు

గ్రామంలోని వీధి దీపాల నిర్వహణపై కూడా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా పని చేయకపోవడంతో రాత్రివేళల్లో చీకటి నెలకొంటోందని, అత్యవసరంగా వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

### నీటి తొట్టెల నిర్వహణపై కూడా దృష్టి పెట్టాలి

గ్రామంలోని నీటి తొట్టెల చుట్టూ పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.

### ప్రజా సమస్యలు కనిపించడం లేదా?

పారిశుద్ధ్యం, మురుగునీరు, వీధి దీపాలు, నీటి తొట్టెలు వంటి కనీస మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామంలోని ప్రతి వీధిని పరిశీలించి ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### అడుగుతున్నాం.. పరిష్కరించండి..
### లేకపోతే ప్రశ్నిస్తాం!

ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన సమస్యలను ఇకపై



నిర్లక్ష్యం చేయవద్దని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. పిచ్చి మొక్కల తొలగింపు, మురుగు కాలువల శుభ్రత, నిలిచిపోయిన మురుగు నీటి తొలగింపు, వీధి దీపాల పునరుద్ధరణ, నీటి తొట్టెల పరిశుభ్రత వంటి పనులను వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.సమస్యలను పరిష్కరించడంలో మరింత ఆలస్యం జరిగితే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు కోరుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం అడుగుతున్నాం.. నిర్లక్ష్యం కొనసాగితే ప్రశ్నిస్తాం. అమ్రాది కలాన్‌కు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలి" అని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# గురుకుల విద్యార్థినులకు భద్రత కరువు

- ధైర్యం చెప్పేందుకు పాఠశాలకు వెళ్ళగా గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు
- 14 మంది విద్యార్థులను ఎలుకలు కరిచే పరిస్థితి ఏర్పడే వరకు అధికారులు సిబ్బంది ఏం చేస్తున్నారు
- విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి:
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**ప్రజా వాయిస్/పాలకుర్తి/**సెప్టెంబర్ 25జనగామ జిల్లా, పాలకుర్తి: పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎలుకల బెడదతో 14 మంది విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన విద్యార్థినులను పరామర్శించి ధైర్యం చెప్పేందుకు పాఠశాలకు వెళ్లగా, గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారని ఆయన వర్గం తెలిపింది. దీంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల గేటు ఎదుట నిరసనకు దిగారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే గురుకుల



పాఠశాలలో ఇలాంటి పరిస్థితి నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 14 మంది విద్యార్థినులను ఎలుకలు కరిచే పరిస్థితి ఏర్పడే వరకు అధికారులు, సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.విద్యార్థినుల భద్రతను ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆయన విమర్శించారు. బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులకు సైతం సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. పిల్లలకు ధైర్యం చెప్పేందుకు వచ్చిన తనను పాఠశాలలోకి వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదన్నారు.గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎర్రబెల్లి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను సంవత్సరానికి రెండు, మూడు సార్లు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకునేవాడినని తెలిపారు. అధికారుల ద్వారా పాఠశాలల కనీస అవసరాలను తెలుసుకుని వాటిని పరిష్కరించేవాళ్లమని పేర్కొన్నారు.గతంలో ఇదే పాఠశాల వాచ్‌మెన్‌ను పాము కరిచిన ఘటన జరిగినా ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదని ఆయన ఆరోపించారు. గురుకుల విద్యార్థుల భద్రత, మౌలిక వసతులపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడిన ఎర్రబెల్లి దయాకర్‌రావు, విద్యార్థినుల పరిస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌తో పాటు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం కోట్లు - ప్రయోజనం సున్నా..!

- తొమ్మిదేళ్లుగా ప్రారంభానికి నోచుకోని ప్రేమావతిపేట్ మోడల్ మార్కెట్
- అలంకారప్రాయంగానే మిగిలిపోయిన వైనం
- అసాంఘిక శక్తులకు అడ్డాగా మారినా పట్టించుకునే నాథుడే లేడు.?
- ప్రారంభించేది ఎన్నడు - ప్రయోజనంలోకి తెచ్చేది ఎన్నడు.?
- ఎన్ని వినతి పత్రాలు సమర్పించినా ఫలితం శూన్యం
- అధికారులపై ఆగ్రహం' 'మీరైనా చొరవ చూపండి' అంటూ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు వినతిపత్రం ఇచ్చిన కామన్ ప్లాట్ ఫామ్ ఎన్జీవో ప్రతినిధి క్రాంతి వర్మ

**ప్రజా వాయిస్//రాజేంద్రనగర్:**కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రేమావతిపేట్ మోడల్ మార్కెట్ తొమ్మిదేళ్లుగా ప్రారంభానికి నోచుకోలేదని కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధి క్రాంతి వర్మ ఆరోపించారు.ప్రజల అవసరాల కోసం నిర్మించిన మార్కెట్ భవనం ఏళ్ల తరబడి తాళాలకే పరిమితం




కావడంతో ప్రజాధనం ఖర్చయినా ఆశించిన ప్రయోజనం దక్కడం లేదని విమర్శించారు.ఈ సందర్భంగా క్రాంతి వర్మ మాట్లాడుతూ..మార్కెట్ నిర్మాణం పూర్తయి తొమ్మిదేళ్లు గడిచినా ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. భవనం నిరుపయోగంగా ఉండటంతో లోపల చెత్త పేరుకుపోయిందని, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆరోపించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం ఇలా అలంకారప్రాయంగా మిగిలిపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.మార్కెట్ ప్రారంభం కాకపోవడంతో స్థానిక చిరు వ్యాపారులు రోడ్లపైనే ఎండ,వానలో వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. మార్కెట్‌ను ప్రారంభిస్తే చిరు వ్యాపారులకు దుకాణాలు అందుబాటులోకి రావడంతో పాటు ప్రజలకు కూడా మెరుగైన మార్కెట్ సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.

### వినతులు ఇచ్చినా - స్పందనేదీ?

మార్కెట్‌ను ప్రారంభించాలని కోరుతూ జీహెచ్ఎంసీ కమిషనర్, కలెక్టర్,జోనల్ కమిషనర్‌లకు ఇప్పటికే వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని క్రాంతి వర్మ ఆరోపించారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

### మీరైనా చొరవ చూపండి

తొమ్మిదేళ్లుగా మూతపడి ఉన్న మోడల్ మార్కెట్‌ను వెంటనే ప్రారంభించేలా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్యేను కోరినట్లు క్రాంతి వర్మ తెలిపారు.మార్కెట్‌లో స్థానిక చిరు వ్యాపారులకు తక్కువ అద్దెకు దుకాణాలు కేటాయించాలని, వెటర్నరీ, వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలయాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.మార్కెట్‌ను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరగా,ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు క్రాంతి వర్మ వెల్లడించారు.



## పెద్ద చెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు ఏవీ..?

- పేరుకుపోయిన నాచు, గడ్డి
- గజ ఈతగాళ్లు, లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- మున్సిపల్ శాఖకు ఏఎంసీ డైరెక్టర్ ఆకుల భరత్ విజ్ఞప్తి



**ప్రజా వాయిస్, దుబ్బాక**, సెప్టెంబర్ 25:దుబ్బాకలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే పలుచోట్ల వినాయక విగ్రహాల నిమజ్జనం పూర్తికాగా.. పెద్ద సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి సిద్ధమవుతున్నాయి. అయితే పట్టణంలోని పెద్ద చెరువు వద్ద నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు కనిపించకపోవడంపై భక్తులు, నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెద్ద చెరువు చుట్టూ నాచు, గడ్డి పేరుకుపోయి ఉండటంతో పాటు నిమజ్జన ప్రాంతంలో సరైన సౌకర్యాలు కల్పించలేదని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు..పెద్ద చెరువు వద్ద తగినన్ని లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పోలీసు బందోబస్తు కల్పించాలని ఆయన సూచించారు. నిమజ్జన ప్రాంతంలో పేరుకుపోయిన నాచు, గడ్డిని తొలగించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖను కోరారు.పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలిరానున్న నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు స్పందించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆకుల భరత్ విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్ప ఆలయంలో 'అంతా గోప్యమే'.!

- రిజిస్ట్రేషన్ లేని కమిటీ.. లక్షలాది రూపాయల లావాదేవీలు.?
- నెలకు రూ.90 వేల ఖర్చు.. ఆదాయ, వ్యయాల లెక్కలపై భక్తుల ప్రశ్నలు
- రెండు షట్టర్ల అద్దెలతో ఆదాయం.. విరాళాల లెక్కలపై స్పష్టత ఏది.?
- ఎకరం 30 కుంటల స్థలం ఉన్నా.. గోమాతలకు చోటు లేదా.?
- వేదాద్రికి ఆవుల తరలింపుపై వివాదం.. దేవాదాయ శాఖ విచారణకు డిమాండ్



**ప్రజా వాయిస్,కోదాడ:** పాతికేళ్ల చరిత్ర.. ఎకరం 30 కుంటల విస్తీర్ణం.. నిత్యం భక్తుల రాకపోకలు.. విరాళాలు, అద్దెల రూపంలో ఆదాయం.. అయినా నిర్వహణ వ్యవహారాల్లో పారదర్శకత ఎక్కడ. అన్న ప్రశ్నలు కోదాడ అయ్యప్ప స్వామి ఆలయాన్ని చుట్టుముడుతున్నాయి. ఆలయానికి అధికారిక రిజిస్ట్రేషన్ ఉందా, లేక 21 మంది సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలోనే వ్యవహారాలు సాగుతున్నాయా, నెలకు రూ.90 వేల వరకు ఖర్చవుతున్నట్లు చెబుతున్న నేపథ్యంలో ఆదాయం,వ్యయాలకు లెక్కలున్నాయా, వాటిని భక్తులకు ఎందుకు వెల్లడించడం లేదన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

### పాతికేళ్ల ఆలయం.. రిజిస్ట్రేషన్ ఎక్కడ.?

2001లో ఎకరం 30 కుంటల విస్తీర్ణంలో ఆలయానికి శంకుస్థాపన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. కాలక్రమంలో ఆలయం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. అయితే ఇంతటి చరిత్ర ఉన్న ఆలయ నిర్వహణ ఇప్పటికీ అధికారికంగా ఏ విధంగా కొనసాగుతోంది. కమిటీకి చట్టబద్ధత ఏమిటి. ఆలయ ఆస్తులు, ఆదాయ వనరుల నిర్వహణకు సంబంధించిన పత్రాలు ఏమిటి. అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు.

### 21 మంది కమిటీ.. నిర్ణయాలన్నీ అక్కడేనా.?

మాజీ చైర్మన్ రేపాల ప్రసాద్ 2001 నుంచి 2026 వరకు బాధ్యతలు నిర్వహించినట్లు సమాచారం. ఆయన మృతి అనంతరం చల్ల రామ్మూర్తి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే పాత కమిటీ గడువు, కొత్త కమిటీ ఏర్పాటు, చైర్మన్ నియామక విధానం వంటి అంశాలపై భక్తులకు పూర్తిస్థాయి సమాచారం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కమిటీ సమావేశాల వివరాలు, తీర్మానాలు, ఆర్థిక లావాదేవీలను బహిరంగపరచాలని వారు కోరుతున్నారు.

### రూ.90 వేల నెలవారీ ఖర్చు.. మరి లెక్కలెక్కడ.?

ఆలయంలో ఇద్దరు ప్రధాన పూజారులతో పాటు ప్రత్యేక పర్వదినాల్లో మరో ఇద్దరు సహాయకులు సేవలందిస్తున్నట్లు తెలుస్తోంది. జీతభత్యాలు, నిత్యపూజలు, ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి నెలకు సుమారు రూ.90 వేల వరకు వ్యయం అవుతున్నట్లు సమాచారం. ఆలయానికి చెందిన రెండు షట్టర్ల ద్వారా నెలకు రూ.13 వేల చొప్పున అద్దె ఆదాయం వస్తున్నట్లు చెబుతున్నారు. దీనికి భక్తుల విరాళాలు అదనం. మరి మొత్తం నెలవారీ ఆదాయం ఎంత ఖర్చు ఎంత బ్యాంకులో ఎంత ఉంది. ఆడిట్ జరుగుతోందా అనే ప్రశ్నలకు సమాధానాలు కావాలని భక్తులు కోరుతున్నారు.

### గోమాతలకూ 'స్థలం' లేదా.?

ఆలయ ప్రాంగణంలోని గోశాలలో ఉన్న ఆవులను ఇటీవల మఠంపల్లి దేవాలయ సత్రాలకు, జగ్గయ్యపేట వేదాద్రి పుణ్యక్షేత్ర సత్రాలకు తరలించినట్లు సమాచారం. పెంట దిబ్బలు వేసేందుకు తగిన స్థలం లేకపోవడంతోనే ఆవులను తరలించినట్లు కమిటీ వర్గాల నుంచి వివరణ వస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఒక ఎకరం 30 కుంటల విస్తీర్ణంలో గోమాతల సంరక్షణకు కొంత స్థలాన్ని కేటాయించలేకపోయారా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆవులను తరలించాలన్న నిర్ణయం ఎవరు తీసుకున్నారు. ఏ కారణాలతో తరలించారు. ప్రస్తుతం వాటి సంరక్షణ బాధ్యత ఎవరిది. అనే వివరాలను వెల్లడించాలని కోరుతున్నారు.

### 'లెక్కలు' చెప్పాల్సిందే.?

ఆలయ నిర్వహణపై వస్తున్న ప్రశ్నలకు కమిటీ స్పష్టత ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా ఆలయ రిజిస్ట్రేషన్, కమిటీ చట్టబద్ధత, విరాళాలు, షట్టర్ల అద్దె, నెలవారీ ఖర్చులు, గోమాతల తరలింపు వంటి అంశాలపై సమగ్ర వివరాలు బహిరంగపరచాలని డిమాండ్ చేస్తున్నారు. దేవాదాయ శాఖ, జిల్లా యంత్రాంగం కూడా ఈ అంశాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.

### అధికారులు స్పందించాలి.?

పవిత్రమైన ఆలయ నిర్వహణపై భక్తుల్లో నెలకొన్న సందేహాలు నివృత్తి కావాలంటే పారదర్శకతే మార్గమని స్థానికులు అంటున్నారు. ఆలయానికి సంబంధించిన రికార్డులు, ఆస్తులు, ఆదాయ,వ్యయాలు, కమిటీ వ్యవహారాలను అధికారికంగా పరిశీలించి భక్తులకు వాస్తవాలు వెల్లడించాలని కోరుతున్నారు.



## జిల్లా స్థాయి క్రీడల్లో దుబ్బాక క్రీడాకారుల సంచలనం

- ఫైనల్లో ఘన విజయం, ట్రోఫీ కైవసం!

**ప్రజా వాయిస్ దుబ్బాక** దుబ్బాక: జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో దుబ్బాక మండలానికి చెందిన చీకోడు జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఎంతగానో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో అక్బర్‌పేట–భూంపల్లి జట్టుపై 25–15 పాయింట్ల తేడాతో చీకోడు విద్యార్థులు సంచలన విజయం నమోదు చేశారు.ఈ పోటీలలో చీకోడు పాఠశాలకు చెందిన హారిక, శ్యామల, రశ్మిత, పల్లవి, హరిప్రియ, నందినిలతో పాటు ఆకారం పాఠశాల విద్యార్థులు మనస్విని, రేష్మిత అత్యుత్తమ ఆటతీరుతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. విజేతగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) రమేష్ బహుమతులు ప్రదానం చేసి, వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులు ఈ స్థాయి విజయం సాధించడానికి నిరంతరం కృషి చేసిన చీకోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూడూరు బాలరాజును, శిక్షణ అందించిన పిఈటీలు, పీడీలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు మరియు స్థానికులు ఘనంగా అభినందించారు. పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను పలువురు ప్రశంసలతో ముంచెత్తారు.



## రాష్ట్రంలోనే ప్రత్యేకం ఇందూరు వినాయకుడి శోభాయాత్ర

- జెండా ఊపి ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**ప్రజావాయిస్ /నిజామాబాద్ :** రాష్ట్ర రాజధాని తర్వాత ఇందూరులోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందని, ఎంతో ఘన చరిత్ర ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని దుబ్బ చౌరస్తాలో శుక్రవారం రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వాతంత్ర ఉద్యమంలో ఐక్యత కోసం బాలగంగాధర్ తిలక్ ఇచ్చిన పిలుపుమేరకు ఇందూరులోనూ వినాయకుడి రథయాత్ర ప్రారంభించారని గుర్తు చేశారు. 21 జతల ఎడ్లతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నగరంలోని ప్రధాన వీధుల మీదుగా ముందుకు సాగుతుందన్నారు. యువత భక్తమార్గంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, ఇందుకు ఇందూరు యువతే నిదర్శనమన్నారు. వందేళ్లుగా రథం శోభాయాత్ర సాంప్రదాయం కొనసాగుతుందన్నారు. ప్రధానంగా నగరంలోని పలు కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు శోభాయాత్ర ఆధ్యాంతం సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు స్థానిక బీజేపీ కార్పొరేటర్లు , నాయకులు, ప పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రభుత్వంలో సహజ వనరుల దోపిడీ జాతరా..!??

- ప్రభుత్వ అధికారుల కనుసైగల్లోనే జీరో బిల్ ఇసుక అక్రమ రవాణా..!?
- సహజ సంపద నిలువు దోపిడీకి అలవాటు పడినా రేసింగ్ మాఫియా
- అనాధికారికంగా 3,800 చెల్లిస్తే గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టే అంటున్న లారీ డ్రైవర్స్
- సహజ సంపద దోపిడి పట్ల నోరు విప్పని స్థానిక ఎమ్మెల్యే ముగ్గురు మంత్రులు
- రాత్రి ఎనిమిది దాటితే యదేచ్చగానే జీరో బిల్ ఇసుక రవాణా
- అక్రమాలు గుర్తించేది ఎవరు.!? ఆదాయం కాపాడే బాధ్యత ఎవరిది అంటున్న రేగ కాంతారావు

**ప్రజా వాయిస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వ పెద్దల కనుసైకిల్ లోనే అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్నట్లు ప్రతిపక్షాలు విమర్శలు చేయడం బహిరంగంగానే జరుగుతుంది. అక్రమ దోపిడీని అరికట్టడానికి రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్, పోలీస్, టాస్క్ ఫోర్స్, ఇంటిలిజెన్సీ వ్యవస్థ నేడు విధులు మరిచి మౌనం పాటించడం కారణంగానే,? అదే అదునుగా భావించే ఇసుక రేసింగ్ మాఫియా ప్రభుత్వ ఆదాయానికి వేలకోట్ల రూపాయల గండి కొట్టడం, లోడింగ్ పేరుతో జీరో బిల్ ఇసుక రవాణా కొనసాగిస్తున్నట్లు సంబంధిత అధికారుల్లోనే గుసగుసలు వినిపించడం నేటి సాంప్రదాయంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల పుణ్య నదిగా పేరుపొందిన గోదావరి నది. నేడు అక్రమ రవాణాలకు అడ్డగా మారింది. గిరిజన సొసైటీ, డీసెల్టింగ్, పూడిక తీత, అంటూ గిరిజన గ్రామాల ప్రజల పేరుతో అనుమతులు పొందే రేజింగ్ రేజింగ్ కాంట్రాక్టర్లు నేడు ప్రభుత్వ ఆదాయానికి వేలకోట్ల రూపాయల గండి కొడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో చేతులు కలిపే వెహికల్ కాంట్రాక్టర్లు, జీరో బిల్ ఇసుక రవాణా యదేచ్చగానే మహా నగరాలకు తరలిస్తున్నట్లు ప్రజలు చర్చించుకోవడం పినపాక నియోజకవర్గంలోనే సంచలనం సృష్టిస్తుంది. ముఖ్యంగా పినపాక నియోజకవర్గ హెడ్ కోటర్ గా గుర్తింపు పొందిన మణుగూరు మండలంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి తెల్లవారుజామున నాలుగు గంటల వరకు వందలాది ఇసుక లారీలు జీరో బిల్ రవాణా కొనసాగిస్తున్నట్లు స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేసిన సంబంధిత ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు గానీ తమకేమి సంబంధం లేనట్లు వ్యవహరించడంపై ప్రతిపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### ప్రభుత్వ అధికారుల కనుసైకిల్లోనే జీరో బిల్ ఇసుక అక్రమ రవాణా...!??

మణుగూరు మండలంలో గోదావరి నది తీరాన గిరిజన సొసైటీ, పూడిక తీత, డీసెల్టింగ్, ఇసుక క్వారీలు ఏర్పాటు చేసిన రేసింగ్ కాంట్రాక్టర్లు ప్రభుత్వ పెద్దలు సకాలంలో బిల్లులు ఇవ్వలేదనే విమర్శలు చేయడం. అధికారులతో అంతర్గత చర్చలు జరిపి. జీరో బిల్ ఇసుక అక్రమ రవాణాకు తెరలేపినట్టు ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక కోసం వచ్చే లారీల వద్ద లారీకి 3,800 లోడింగ్ ఖర్చులు వసూల్ చెయ్యడం. అనధికారికంగా వసూలు చేసిన పైసలు అవినీతి అధికారులకు వాటాలు పంచడం, యదేచ్చగా జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే,కు ఎంపీకి ఎమ్మెల్సీలకు కనిపించడం లేదా అనే విమర్శలు ప్రజల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయం కాపాడవలసిన ప్రజాప్రతినిధులే మౌనం పాటించడం ఏమిటి అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి...

### రాత్రి 8 దాటితే జీరో బిల్ ఇసుక లారీల జాతరో జాతరా...!??

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ హెడ్ కోటర్ గా గుర్తింపు పొందిన మణుగూరు ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనులకు ఉపాధి కలిగించేందుకు ప్రభుత్వం గోదావరి నదిలో సహజ సంపదగా పిలువబడే ఇసుక తవ్వకాలకు అనుమతి ఇచ్చింది. అయితే అదే అదునుగా భావించిన రెడ్డి కమ్మ వెలమ కులాలకు చెందిన బడాబాబులు పెట్టుబడుల పేరుతో రేసింగ్ మాఫియాగా మారడం, గోదావరి నదిలో లభించే ఇసుక యంత్రాలతో తవ్వకాలు జరపడం, పరిమితికి మించి తవ్విన ఇసుకను వర్షాకాలంలో చీకటి మాటన జీరో బిల్ ఇసుక రవాణా చెయ్యడం అలవాటుగా మారిన, నేటి ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు నోరు విప్పలేని పరిస్థితి ఏర్పడింది, దాంతో అదే అదునుగా భావించిన రేసింగ్ మాఫియా గత నెల రోజులుగా రాత్రి 8 దాటితే చాలు అర్ధరాత్రి రెండింటి వరకు జీరో బిల్ ఇసుక లారీలు లోడింగ్ చేయడం, లారీ డ్రైవర్ల వద్ద 3,800 వసూలు చేసి అవినీతి అధికారులకు రోజువారి ముడుపులు అందించడం యదేచ్చగానే కొనసాగుతుందంటూ మణుగూరు మండల ప్రజలు చర్చించుకోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. మరి ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి, ఇసుక క్వారీలో జరిగే అక్రమాలను గుర్తించే విధంగా ఇంటిలిజెన్సీ అధికారులను అప్రమత్తం చేయాలని స్థానిక మండల ప్రజలు కోరుకుంటున్నారు..



### అక్రమ ఇసుక రవాణా పై ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఫైర్

గత ప్రభుత్వంలో ఇసుక దోపిడీ జరిగిందని పదేపదే నిందలు వేసిన కాంగ్రెస్ నేతలు నేడు బహిరంగ దోపిడీ జరిగిన స్పందించడం లేదని ఆయన మండిపడ్డారు. ఫారెస్ట్ భూములు ధ్వంసం చేసి రహదారులు ఏర్పాటు చేయడం అంటే ప్రజాపాలన ప్రభుత్వ అంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదాయం కాపాడవలసిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మౌనంగా ఉంటే. దోపిడీని గుర్తించేది ఎవరు!? ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడేది ఎవరు!? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి ఇప్పటికైనా మణుగూరు మండలంలో రాత్రి 8 తర్వాత జరిగే జీరో బిల్ ఇసుక లారీలు గుర్తించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడతారా!? లేదంటే ఇసుక క్వారీ రేసింగ్ కాంట్రాక్టర్లు ఇచ్చే 3,800 ఆశపడి జీరో బిల్ ఇసుక లారీలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా అనేది వేచి చూడాలి మరి.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా పురస్కారాలు
- మోమిన్ పేట్ లో ఘనంగా కార్యక్రమం




**ప్రజా వాయిస్/మోమిన్ పేట్** వి కా రాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని గురువారం మోమిన్ పేట్ ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో ప్రతిభను వెలికితీసేందుకు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయుల కృషి సమాజ నిర్మాణంలో కీలకమని, వారి సేవలకు గుర్తింపుగా పురస్కారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మేకవనంపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఎం. శంకర్ యాదవ్, మోమిన్ పేట్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె. సురేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మోమిన్ పేట్ ఎంఈఓ నర్సింహులుతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పురస్కారాలతో అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, సమాజానికి మార్గనిర్దేశం చేసే బాధ్యత కూడా ఉపాధ్యాయులపై ఉందని అతిథులు పేర్కొన్నారు.మండలంలోని ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరింత ఉత్సాహంతో పనిచేసే వాతావరణం ఏర్పడుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయుల్లో ఆనందోత్సాహాలు నెలకొనగా, సహచర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారికి అభినందనలు తెలిపారు.a



## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

- చిన్నకిష్టాపూర్ లో ఘటన
- రూ.80 వేల నష్టం

**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా** / గజ్వేల్ నియోజకవర్గం :సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బంధం చెరువు వెంచర్ వెనకాల గొట్టం గోపాల్‌రెడ్డికి చెందిన ఆవు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ఆవు మృతి చెందిన విషయాన్ని విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఆవు మృతిపై పంచనామా నిర్వహించారు. ఆవు మృతి విషయాన్ని వెటర్నరీ అధికారులకు కూడా సమాచారం అందించారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

## ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరు వ్యాపారుల పొట్టగొడతారా

- చిరు వ్యాపారులకు నోటీసులు
- ఆందోళనలో వ్యాపారులు
- దుకాణాలు తొలిగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయి
- అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల డబ్బాల తొలగింపు
- రెండేళ్ల క్రితం పర్యటక కేంద్ర అభివృద్ధికి కోటి రూపాయల మంజూరు
- నేటికీ ప్రారంభం గానీ పనులు
- తాజాగా పర్యటక కేంద్రం పేరుతో వ్యాపారుల పొట్టగొడుతున్న అధికారులు
- ప్రైవేట్ భూముల్లో డబ్బాలు వేస్తే 2 50 వేల అడ్వాన్స్ 6000 కిరాయి
- ఇరిగేషన్ స్థలాలు ఉన్న చిరు వ్యాపారులకు ఇస్తే అభివృద్ధి చెందే అవకాశం



**ప్రజా వాయిస్ సంగారెడ్డి :** ప్రభుత్వాలు మారినప్పుడల్లా సింగూరు పర్యాటక కేంద్రం పేరుతో గ్రామ సమీపంలో ఉన్న ఇరిగేషన్ స్థలాల్లో స్థానికులు డబ్బాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారం కొనసాగిస్తూ జీవన పొందుతున్నారు. కానీ అధికారులు మంత్రులు మారినప్పుడల్లా పర్యాటక కేంద్రం పేరుతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని... ఇక్కడి నుంచి డబ్బాలు తొలగించాలంటూ నోటీసులు జారీ చేసి వెంటనే డబ్బాలను తొలగిస్తున్నారు. దీంతో చిరు వ్యాపారులు పొట్ట చేత పట్టుకొని రోడ్డున పడుతున్నారు. గత రెండు ఆయన క్రితం పర్యటన కేంద్రం అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు చేసిన ఇంతవరకు అభివృద్ధి పనులు మాత్రం ప్రారంభం కాలేదు. కానీ ఇప్పుడు అభివృద్ధి చేస్తామని వ్యాపారులను పొట్ట కొట్టడం ఎంతవరకు సమంజసం.సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూర్ గ్రామంలో చిరు వ్యాపారులు నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించాలని ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు.మండల తహసీల్దార్ సింగూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసులు అందజేసినట్లు వ్యాపారులు తెలిపారు. నిర్ణీత గడువులోగా దుకాణాలు తొలగించకపోతే జేసీబీలతో తొలగిస్తామని నోటీసులో పేర్కొన్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగూర్ ప్రాజెక్టు పర్యటక ప్రాంతం చేస్తామని అధికారులు చెపుతున్నారు. సింగూర్ పర్యటక ప్రాంతం అయితే సింగూర్ చాలా అభివృద్ధి చెందుతుంది సింగూర్ ప్రాజెక్టు చూడడానికి వివిధ జిల్లాల నుండి పర్యటకులు వస్తూ ఉంటారు కానీ వారు వస్తే కనీసం నీళ్లు తాగుదామంటే కూడా సింగూర్ లో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలు తీసేస్తే వచ్చిన పర్యటకులకు ఏమి తాగుతారు లేదా ఎలా సేద తీసుకుంటారు అని వ్యాపారులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### వ్యాపారుల ఆవేదన..

సింగూర్ చిరు వ్యాపారుల దుకాణాలు వికలాంగులవి ఉన్నాయి, ఆ వికలాంగుల దుకాణాలు తొలగిస్తే వారి జీవనోపాధీ కోల్పోతారు. మా జీవనోపాధి పూర్తిగా ఈ చిన్న దుకాణాలపైనే ఆధారపడి ఉన్నాయి. దుకాణాలు తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని చిరు వ్యాపారులు వాపోతున్నారు. ప్రభుత్వం మాకు ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతున్నారు.లేకపోతే మా కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆలా అయితే మాకు ఆత్మహత్య చేసుకోవలసిన వస్తుంది అని అన్నారు.ఈ విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జోక్యం చేసుకొని, చిరు వ్యాపారుల పట్ల దయతో వ్యవహరించి, దుకాణాల తొలగింపును నిలిపివేయాలని సింగూర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు చెప్పి మా దుకాణాలు తొలిగించొదని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.పేదల పొట్ట కొట్టే విధంగా వ్యవహరించవద్దని, మానవతా దృక్పథంతో ఆలోచించాలని వారు కోరుతున్నారు.

### సింగూర్ చిరు వ్యాపారాలు గ్రామ పంచాయతీకి వినతి

సింగూర్ గ్రామపంచాయతీ పాలనాధికారి గ్రామ సర్పంచ్ కు చిరు వ్యాపారులందరూ కలిసి మా దుకాణాలు తొలగించోద్దని వారికి వినతిపత్రం అందజేశారు ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి మరియు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి దుకాణాలను తొలగించకుండా తగు చర్యలు తీసుకొవాలని కోరారు. సింగూర్ రోడ్డు వెడల్పు చేసేటప్పుడు చిరు వ్యాపారులు అందరు కలిసి స్వచ్ఛందంగా మా దుకాణాలను ఇంకా లోపలికి వేసుకోమంటే వేసుకుంటామని వారు అన్నారు. అనంతరం పుల్కల్ తాసిల్దార్ కు మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ కు కలిసి వినతి పత్రం అందజేస్తామని అన్నారు. లేని పక్ష్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని చిరు వ్యాపారు హెచ్చరించారు.

## తెలంగాణ ఫార్మసీ రంగం సవాళ్లను ఎదుర్కొంటుంది

- మెడికల్ షాపులను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి
- మందుల షాపుల్లో ఫార్మసిస్టు లేకుండా అమ్మకాలు నిషేధం
- ఆన్లైన్ మందుల అమ్మకాలపై నియంత్రణ
- అత్యేవసరం కామారెడ్డి లో ప్రపంచ ఫార్మాసిస్టుల దినం నిర్వహణ



**ప్రజా వాయిస్ కామారెడ్డి**/తెలంగాణ ఔషధ విభాగం రంగం పలు సవాలని ఎదుర్కొంటుందని అదనపు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కామారెడ్డి జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి.వెంకటేశ్వర్చెప్పారు. కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సెప్టెంబర్ 25 న ప్రపంచ ఫార్మసిస్టు దినం జరుపుకున్నారు. మెడికల్ షాపులను ఔషధ నియంత్రణ శాఖ అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయాలనీ సూచించారు. మెడికల్ షాపులలో లైసెన్స్ లేకుండా ఫార్మాసిస్ట్ లేకుండా అమ్మకాలు జరపకూడదన్నారు. ఆన్లైన్ మందుల అమ్మకాలపై నియంత్రణ అవసరమన్నారు. ప్రజలు స్వయంగా మందులు వాడవద్దని డాక్టర్లు ప్రిస్క్రిప్షన్ తో మందులు వాడడం ముద్దని చెప్పారు. మందులు వాడితే సైడ్ ఎఫెక్ట్స్ ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. అధిక ంగా యాంటీబయాటిక్స్ మందులు వాడితే రోగ నిరోధక శక్తి నశిస్తుందన్నారు. అధికంగా ఆంటీబయాటిక్ మందుల వాడితే భవిష్యత్తులో మందులు పనిచేయవన్నారు. ఫార్మసిస్టులు సూచించిన మందుల మోతాదును మించకూడదన్నారు. వైద్యుల సలహాతోని ఔషధాలు వాడాలన్నారు. మందులపై మందుల తయారీ , మందులు పని చేయు కాలం సరిచూసుకోవాలన్నారు.. ఫార్మసిస్టు లు రాసిచ్చే మందులను వాడొద్దన్నారు. రోగులు ప్రజలు బాధ్యతగా మందులు వాడాలన్నారు. ఔషధాల భద్రతలో ఫార్మసిస్టులు కీలకమన్నారు. రోగులకు మందుల పై మందుల లక్షణాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట్ విధాన పరిషత్ ఆసుపత్రుల కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, ఫార్మసిస్ట్ ఆఫీసర్ల సంగం అధ్యక్షుడు నాయకులు లింగయ్య వెంకటయ్య శ్రీనివాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల దందాపై ఆధారాలున్నా.. చర్యలు ఏవీ?

- బాటిళ్ల పై స్టిక్కర్లు కనిపించినా పట్టించుకోని అధికారులు?
- తనిఖీలు చేసి.. నిజాలు వెలుగులోకి తేవాలి
- ఆధారాలు ఉన్న స్పందించని ఎక్సైజ్ అధికారులు
- వైన్స్ నుంచి గ్రామాలకు మద్యం సరఫరాపై ఫిర్యాదులు.. చేసిన స్పందన కరువు
- ఎక్సైజ్ శాఖ మౌనం వెనుక మర్మమేంటి?
- ప్రజల ఫిర్యాదుల కు పత్రికలో వచ్చిన వార్త కథనానికి విలువ లేదా..
- ప్రభుత్వ హామీలు అమలయ్యేది ఎప్పుడు?
- అక్రమ మద్యం సరఫరాపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేది ఎప్పుడు?
- ఎక్సైజ్ అధికారులే దగ్గర ఉండి బెల్ట్ షాపులు నడిపిస్తున్నారా అనే అనుమానం?






**ప్రజా వాయిస్/జనగామ జిల్లా** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపుల నిర్వహణ, పాలకుర్తి వైన్స్ దుకాణాల నుంచి మద్యం సరఫరాపై గతంలో ఆధారాలతో వెలుగులోకి తెచ్చిన కథనంపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మద్యం బాటిళ్ల పై ఉన్న స్టిక్కర్ల కు సంబంధించిన ఫొటో ఆధారాలతో వార్త ప్రచురించినా ఎక్సైజ్ శాఖ స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యం సరఫరా జరుగుతోందన్న ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టారా? సంబంధిత దుకాణాలను తనిఖీ చేశారా? అనే ప్రశ్నలకు సమాధానాలు కరవయ్యాయి.

### ఆధారాలున్నా.. స్పందన కరువు

వైన్స్ దుకాణాల నుంచి గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తున్నారన్న ఆరోపణలకు సంబంధించిన ఫొటోలను గతంలో ప్రచురించారు. బాటిళ్ల పై ఉన్న స్టిక్కర్ల ఆధారంగా సరఫరా వ్యవస్థపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది. అయితే వారం రోజులు గడిచినా చర్యలపై స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

### ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారు?

గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ, మద్యం అక్రమ సరఫరా, అధిక ధరలకు విక్రయాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఆరోపణలపై తనిఖీలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. గతంలో వెలుగులోకి వచ్చిన ఆధారాల పై అధికారులు ఎలాంటి విచారణ చేపట్టారు? ఎవరిని ప్రశ్నించారు? తనిఖీల్లో ఏం తేలింది? అన్న వివరాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

### ఫిర్యాదులు చేయాలా.. అధికారులు స్పందించరా?

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి వంటి వేదికలు ఉన్నప్పటికీ, ఫిర్యాదులపై చర్యలు తీసుకున్న వివరాలు అందుబాటులో లేకపోతే ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుంది. మద్యం సరఫరాపై అనుమానాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలా? చేసిన ఫిర్యాదులపై అధికారులు స్పందించకపోతే ఎవరిని ఆశ్రయించాలి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఫిర్యాదుల స్వీకరణ, విచారణ, చర్యల వివరాలపై ఎక్సైజ్ శాఖ స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వ హామీల అమలేది?

గ్రామాల్లో బెల్ట్‌షాపులను తొలగిస్తామని ఇచ్చిన హామీల అమలుపై కూడా ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. మద్యం విక్రయాల నియంత్రణ, నిబంధనల అమలు విషయంలో ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. బెల్ట్ షాపులపై ఫిర్యాదులు, ఆధారాలు ఉన్న సందర్భాల్లో విచారణ లేకుండా వ్యవహారం కొనసాగితే బాధ్యత ఎవరిది? ప్రభుత్వం దీనిపై స్పష్టమైన విధానం ప్రకటించాలి.

### తనిఖీలు చేసి.. నిజాలు తేల్చాలి

బెల్ట్ షాపులకు మద్యం సరఫరాపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి విచారణ వివరాలు వెల్లడిస్తారా? లేక ఫిర్యాదులు, వార్తా కథనాలు వచ్చినా పట్టించుకోకుండా వ్యవహరిస్తారా? వేచి చూడాలి.



## బై బై గణేశా... మళ్లొచ్చి ఏడాది మళ్లీ రావయ్యా

- సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా వినాయక నిమజ్జనం



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** గత 11 రోజులపాటు వినాయకుడు ప్రత్యేక పూజలు అందుకుని నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో శుక్రవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమం ప్రారంభమయ్యాయి. జిల్లా కన్యమైన సంగారెడ్డిలో జిల్లా పర్వాజ్ పంకజ్ తో పాటు జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాసిపేటలో వినాయక నిమజ్జన ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాయ్ బాయ్ గణేశ.. మళ్లీ వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ పాడిన పాటలు మారు మ్రోగాయి. జిల్లా కేంద్రంలో నిమజ్జన కార్యక్రమానికి మహబూబ్ సాగర్ చెరువు కట్టపై భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని స్వయంగా ఎస్పీ తో పాటు జిల్లా కలెక్టర్ పరిశీలిస్తున్నారు ఇస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల తో పాటు గజ ఈతగాలను సైతం అందుబాటులో ఉంచారు. నిమజ్జనం కోసం భారీ రెండు క్రేన్లను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పట్టణ సమీపంలోని వివిధ గ్రామాలలో ఉన్న చెరువులో నీళ్లు లేకపోవడంతో మంజీరా నది శివంపేట బ్రిడ్జి వద్దకు వచ్చి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జోగిపేటలో వినూత్నంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం పట్టణవాసులను ఆకట్టుకుంది. ఎందుకంటే ట్రాక్టర్లు,కంటైనర్ లో అలంకరించి నిమజ్జనానికి తరలిస్తారు. కానీ వీళ్లు మాత్రం వినూత్నంగా ఎడ్లబండిపై వినాయకుని నిమజ్జనానికి తరలించారు. నారాయణఖేడ్లో సైతం ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం కొనసాగుతుంది.

## కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం' అధికారుల మౌనం.!

- నాణ్యతకు తిలోదకాలు, అసంపూర్తిగా సీసీ రోడ్డు పనులు
- పర్యవేక్షించాల్సిన ఇంజినీరింగ్ విభాగం ఏం చేస్తోంది.?
- ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ కే వంతపాడుతున్న అధికారులు
- ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటారా.?







**ప్రజా వాయిస్// రాజేంద్రనగర్:**ప్రజల కోసం నిర్మించాల్సిన సీసీ రోడ్డు పనులు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా సాగుతున్నాయన్న ఆరోపణలు రాజేంద్రనగర్ సర్కిల్లో చర్చనీయాంశంగా మారాయి.రోడ్డు పూర్తిగా వేయకుండా కొంత భాగాన్ని వదిలేయడం,పాత సీసీపై అతి తక్కువ మందంతో కాంక్రీట్ వేయడం,క్యూరింగ్ చేయలేదన్న ఆరోపణలు, పనుల నాణ్యతపై అనేక అనుమానాలు బలపడుతున్నాయి.

### రోడ్డు వేయాల్సిన చోట' ఖాళీ ఎందుకు?

గంధంగూడ డిస్కవరీ స్కూల్ అవతలి వరకు సీసీ రోడ్డు వేయాల్సి ఉండగా,సుమారు 15 అడుగుల మేర రోడ్డు భాగాన్ని వదిలేసినట్లు స్థానికులు చెబుతున్నారు. టెండర్ ప్రక్రియ అంచనాల్లో రోడ్డు పొడవు,వెడల్పు ఎంత.? కాంట్రాక్టర్ ఎంత మేర పని చేశాడు.? కొలతల పుస్తకంలో ఏ మేర నమోదు చేశారు.? అనే వివరాలను అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

### పాత సీసీపై అంగుళం కాంక్రీట్ ?

సుమారు 10 అడుగుల మేర పాత సీసీ రోడ్డుపై కేవలం ఒక అంగుళం మందంతో కొత్త కాంక్రీట్ వేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.సీసీ రోడ్డు నిర్మాణానికి నిర్దేశించిన సాంకేతిక వివరాల ప్రకారం ఈ పని జరిగిందా.? కాంక్రీట్ మందం ఎంత ఉండాలన్నది ఆమోదిత అంచనాల్లో ఏముంది.? అన్నది అధికారులు బయటపెట్టాలి.

### క్యూరింగ్ చేయకుండానే పని పూర్తి?

కాంక్రీట్ వేసిన తర్వాత అవసరమైన క్యూరింగ్ చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్డు బలం,మన్నికకు కీలకమైన క్యూరింగ్‌ను నిర్లక్ష్యం చేస్తే నిర్మాణ నాణ్యతపై ప్రభావం పడే అవకాశం ఉంది. అయినా కాంట్రాక్టర్ పనులను అధికారులు ఎందుకు నిలిపివేయలేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### కాంట్రాక్టర్ కు చెక్ పెట్టేదెవరు?

పనుల నాణ్యతను పరిశీలించాల్సిన ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారా.? కాంక్రీట్ మందాన్ని కొలిచారా.? ఉపయోగించిన మెటీరియల్‌ను పరీక్షించారా.? అంచనాల ప్రకారం పని జరుగుతోందో లేదో పరిశీలించారా.? అనేది బహిర్గతం చేయాలనిస్థానికులు డిమాండ్ చేస్తున్నారు.కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఆయనకు ఇంజినీరింగ్ విభాగం వంత పాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ప్రజాధనం ఇలా ఖర్చు చేయడమేనా?

నాణ్యత లేని పనులతో రోడ్డు కొద్దికాలానికే దెబ్బతింటే,మరమ్మతుల పేరుతో మళ్లీ ప్రజాధనం ఖర్చు చేయాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంట్రాక్టర్ చేసిన పనులను ఉన్నతాధికారులు సాంకేతికంగా తనిఖీ చేసి, ఆమోదిత అంచనాలతో సరిపోల్చాలని వారు కోరుతున్నారు.అసంపూర్తి పనులు,రోడ్డు మందం, క్యూరింగ్,నాణ్యత ప్రమాణాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో చేపట్టిన పనుల్లో లోపాలు తేలితే బాధ్యులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి సుమీ...



## గీతం ఒక్కటే - భావం ఒక్కటే..!

- వందేమాతరం-150 వేడుకల్లో విద్యార్థుల ఉత్సాహం
- సాంస్కృతిక ప్రదర్శనలతో సందడిగా కార్యక్రమం

**ప్రజా వాయిస్// రాజేంద్రనగర్:**వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బండ్లగూడ జాగీర్‌లోని శ్రీ విద్యారణ్య అవాస విద్యాలయంలో శుక్రవారం 'వందేమాతరం–150' వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల సామూహిక గానం,దేశభక్తి నినాదాలు,నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యాలయ ప్రాంగణం సందడిగా మారింది.కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్,రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు.చిన్నారులు ఉత్సాహంగా దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.చిన్నారుల నృత్యాలు,దేశభక్తి నినాదాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావన,భారతీయ సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వందేమాతరం గానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎల్.వి.సుబ్రమణ్యం, అర్జున్ గౌడ్,శ్రీ విద్యారణ్య అవాస విద్యాలయ ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు,బీజేపీ నాయకులు పవన్ సాయి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు

- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ప్రజావాయిస్/వికారాబాద్:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనల మేరకు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఆలంపల్లి, శివారెడ్డిపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు.అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగకూడదని, అనర్హులు, డూప్లికేట్ ఎంట్రీలు, చిరునామా మార్పులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల ఈఆర్ఓలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.







## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన సీఎంఓ కార్యాలయ ఉన్నతాధికారులు

**ప్రజా వాయిస్ వరంగల్** వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రవాణా, రోడ్లు, భవనాల శాఖ వికాస్ రాజ్, సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, సీఎంవో కార్యదర్శి కె. మాణిక్ రాజ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు ఆసుపత్రి నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, వివిధ విభాగాల నిర్మాణం, మౌలిక వసతులు, విద్యుత్, నీటి సరఫరా తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను, చేపట్టాల్సిన పనులను ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా, పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



సీత జడలో చెట్టు..



జిల్లేడు చెట్టు..

## హరితహారం పేరిట పిచ్చి తుప్పలు

**- రూ.10 లక్షల నిధులు వృథా??**

ప్రజా వాయిస్ గోదావరిఖని
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నగర సౌందర్యీకరణ కోసం చేపట్టిన హరితహారం పనులు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారాయి. మొక్కల పెంపకం, నీటి సరఫరా మరియు నిర్వహణ పేరిట రూ.10 లక్షల ప్రజాధనాన్ని వెచ్చించినప్పటికీ క్షేత్రస్థాయిలో అస్తవ్యస్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. మున్సిపల్ ఆఫీస్ నుంచి ఫైవ్ లైన్, పోలీస్ స్టేషన్ మరియు ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఉన్న డివైడర్లలో అలంకార మొక్కలకు బదులుగా రేగు కంపలు, మునగ, జిల్లేడు, బొడ్డుమల్ల వంటి పిచ్చి మొక్కలు, ముళ్ల తుప్పలు పెరిగిపోయాయి. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలిస్తున్నప్పటికీ, అధికారుల అలసత్వం వల్ల ఆయన ఆశయాలకు గండి పడుతోంది. క్రమబద్ధమైన ట్రిమ్మింగ్ చేయకుండా కాంట్రాక్టర్లు, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్వహణా లోపాలను ప్రశ్నిస్తే అధికారుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోందని ప్రజలు వాపోతున్నారు. ప్రజాధనం వృథా కాకుండా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, డివైడర్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.




## రామగుండం బల్దియాలో అణగారిన వర్గాలకు అన్యాయం

**పైలట్ ఏజెన్సీలను రద్దు చేయాలి**

**రిక్షా ర్యాగ్ పిక్కర్లను ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించాలి**

**ఏఐటీయూసీ నాయకుల డిమాండ్**

ప్రజా వాయిస్, గోదావరిఖని
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో అణగారిన వర్గాలకు చెందిన ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రామగుండం నగర కార్యదర్శి ఎం.ఏ. గౌస్ విమర్శించారు. శుక్రవారం గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్ లో జరిగిన రిక్షా ర్యాగ్ పిక్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..గత 26 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో రిక్షా ర్యాగ్ పిక్కర్లు విధులు నిర్వహిస్తున్నారని, వీరిని నగర పాలక సంస్థ పైలట్ ఏజెన్సీ పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తోందని,నగర పాలక సంస్థ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడడం సరైంది కాదని అన్నారు. వీరిని ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించకపోవడం వల్ల వారు చట్టపరమైన హక్కులను కోల్పోతున్నారని, కనీస వేతనాలు అమలు కావడం లేదని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సౌకర్యాలు లేవని, దసరా పండుగ అడ్వాన్స్ లేదని, లీవు లు, సిక్ లు లేవని, యూనిఫాం, బెల్లం, సబ్బులు వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని విమర్శించారు. శుక్రవారం జరగనున్న కౌన్సిల్ సమావేశంలో కమిషనర్, మేయర్, కార్పొరేటర్లు స్పందించి రిక్షా ర్యాగ్ పిక్కర్లను ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా గుర్తిస్తూ తీర్మానం చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## కర్నగండిలో స్వచ్ఛందంగా మద్యం నిషేధం మహిళలు, యూత్ నిర్ణయం

**మద్యం నిషేధిత గ్రామంగా తీర్చిదిద్దుతాం**

ప్రజా వాయిస్ కొత్తగూడ
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కర్నగండి గ్రామంలో అక్టోబర్ 1 నుండి స్వచ్ఛందంగా మద్యం విక్రయాలు, సేవనాన్ని సంపూర్ణంగా బంద్ చేయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.గ్రామ అభివృద్ధి, కుటుంబాల్లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా మహిళలు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ పూర్తి మద్దతు తెలిపారు. గ్రామ పురోభివృద్ధికి మద్యం మహమ్మారి అడ్డుకట్ట వేయడమే ఏకైక మార్గమని భావించి, అక్టోబర్ నెల నుండి గ్రామాన్ని "మద్య రహిత గ్రామంగా" మార్చడానికి అందరూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు: మంత్రి సీతక్క

**- రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు**

**- లీకేజీల్లేని స్మార్ట్ కార్డుల పంపిణీ: కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రజా వాయిస్, భూపాలపల్లి:
అర్హులైన ప్రతి పేదవానికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలం పెద్దాపూర్ రైతు వేదికలో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆమె స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశామన్నారు. మహిళల ఆర్థిక



స్వావలంబన కోసమే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను మహిళల పేరిటే ఇస్తున్నట్లు ప్రకటించారు. రానున్న 10-15 రోజుల్లో కొత్త పింఛన్ల పంపిణీ ఉంటుందని, ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో గుడిసెల్లో ఉండేవారికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో 1,39,530 స్మార్ట్ కార్డుల ద్వారా 3,95,962 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. నకిలీలను అరికట్టేందుకు ఈ కార్డుల్లో 9 రకాల సెక్యూరిటీ ఫీచర్లు పొందుపరిచామని, వీటిని 'టి-రేషన్' మొబైల్ యాప్‌తో అనుసంధానం చేయడం ద్వారా రేషన్ పంపిణీలో లీకేజీలను పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు

## భూసేకరణలో దళారులను నమ్మి మోసపోవద్దు

**- నష్టపరిహారం నేరుగా బాధితుల ఖాతాల్లోకే..**

**- ఎక్కువ ఇప్పిస్తామంటే నమ్మొద్దు**

**- పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరిక**



ప్రజా వాయిస్ పెద్దపల్లి
జిల్లాలో జరుగుతున్న వివిధ భూసేకరణ ప్రక్రియల్లో దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. రామగుండం, ఎన్‌టీపీసీ, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాల్లో సింగరేణి సంస్థకు సంబంధించిన భూసేకరణతో పాటు జిల్లా వ్యాప్తంగా నూతన జాతీయ రహదారులు, రైల్వే మార్గాల విస్తరణ కోసం స్థలాల సేకరణ వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. ?ఈ క్రమంలో కొంతమంది మధ్యవర్తులు ప్రవేశించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామని నమ్మిస్తూ అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు.

**నేరుగా ఖాతాల్లోకే సొమ్ము**

భూమి కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారమే నష్టపరిహారం నేరుగా అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వివరాలను సంబంధిత ప్రభుత్వ అధికారులే స్వయంగా తెలియజేస్తారని వెల్లడించారు. బాధితులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనధికార వ్యక్తులను నమ్మవద్దని కోరారు.

**పోలీసులకు ఫిర్యాదు చేయండి**

పరిశ్రమలు, సింగరేణి, జాతీయ రహదారులు లేదా రైల్వే భూసేకరణకు సంబంధించి ఎవరైనా దళారులు డబ్బులు డిమాండ్ చేసినా, మోసపూరిత మాటలతో నమ్మించే యత్నం చేసినా వెంటనే సంబంధిత భూసేకరణ అధికారులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే మధ్యవర్తులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## దాదాపు 70 లక్షల ఓట్లను గల్లంతు చేసిన "సర్" !

**ఈసీ వైఖరితో ఓటు హక్కును కోల్పోనున్న లక్షలాది మంది ఓటర్లు**

**జనాభా తగ్గితే రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయే ప్రమాదం**

**రాష్ట్ర రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలపై కోలుకోని దెబ్బ**

ప్రజా వాయిస్ తొర్రూరు
ఎలక్షన్ కమీషన్ లోపభూయిష్టమైన, పనికిమాలిన విధివిధానాలు పెట్టి నిర్వహించిన "సర్"తో రాష్ట్రంలో దాదాపు 70 లక్షల ఓట్లు గల్లంతు అవుతున్నాయని దీంతో జనాభా తగ్గడం వల్ల రాష్ట్ర రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతుందని రాష్ట్రం అన్ని రంగాలలో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి విమర్శించారు.శుక్రవారం నాడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో దొనికెన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో "సర్" ప్రారంభం కాకముందు రాష్ట్ర జనాభా 03,50,03,674 మంది ఉన్నారని, ఇందులో 02,64,87,213 మంది అనగా 78 శాతం ఓటర్లకు మాత్రమే ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు జరుగగా అదీ కూడా పూర్తి చేయకుండా కేవలం 01,43,17,635 మంది అనగా 42.33 శాతం ఓటర్లకు మాత్రమే పంపిణీ చేశారని దొనికెన అన్నారు.ఫారాల పరిశీలన అనంతరం మరణించిన వారు 09,52,229 మంది, ప్రదేశం మారిన లేదా గుర్తించని వారు 58,76,803 మంది, పునరావృతం అయిన ఓట్లు 06,90,203 మందితో కలిపిన మొత్తం నుండి చనిపోయిన వారిని తీసివేయగా డ్రాఫ్ట్ రోల్ నుండి దాదాపు 70 లక్షల ఓట్లను తొలగిస్తున్నారని తద్వారా వీరంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని దొనికెన వివరించారు.ఇది ఇలా ఉండగా దాదాపు 01కోటి 20 లక్షలకు పైగా ఎన్యూమరేషన్ ఫారాలను ఇంకా పంపిణీ చేయాల్సి ఉన్న విషయం మరియు ఇంకా 22 శాతం ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను ప్రిపరేషన్ చేసి పంపిణీ చేయాల్సిన విషయం, ఈ రెండు అంశాలు మరుగున పడ్డాయని, వీటిని పట్టించుకునే



పరిస్థితే లేని సంక్లిష్టమైన వాతావరణం ప్రస్తుతం ఏర్పడిందని దొనికెన వాపోయారు. ఇకపోతే ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ అయిన దాదాపు 01 కోటి 50 లక్షల్లో దాదాపు 95 లక్షలకు పైగా ఓటర్లకు నోటీసులు రావడం అంటే ఎలక్షన్ కమీషన్ యొక్క ఉద్దేశ్యం ఓటర్ల ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కాలరాయడమేనని దొనికెన మండిపడ్డారు.

ఇప్పటివరకు పంపిణీ జరిగిన 78 శాతం నోటీసుల పరిష్కారానికే ప్రజల కష్టాలు ఇలా ఉంటే ఇంకా పంపిణీ చేయని 22 శాతం ఫారాలు గనుక పంపిణీ చేస్తే మరింత ఎక్కువ మంది ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందని దొనికెన అన్నారు. ఇక తల్లిదండ్రుల గుర్తింపు ఆధారాలు దొరకని, 2002 నాటి ఓటరు వివరాల ఆధారాలు చూపించలేని, ఈసీ సూచించిన నిబంధనలకు అనుగుణమైన ఆధారాలను సంపాదించుకోలేని, ఇలా ఎన్నో రకాలుగా విఫలమైన ఓటర్లు దాదాపు 54 లక్షలకు పైగా అనగా 64 శాతం మంది ఉన్నారని, వీరంతా ఎలక్షన్ కమీషన్ అనాలోచిత చర్యల వల్ల విచారణకు రాలేక తాము ఓటు హక్కును కోల్పోవలసి వస్తుందేమోనని బెంగతో సతమతమవుతూ పడరాని పాట్లు పడుతున్నారని దొనికెన వాపోయారు.ఇదిగాక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇప్పటివరకు నోటీసులు అందుకున్న వారు వాటి క్లియరెన్స్ కోసం గుర్తింపు ఆధారాలు



చూపిన వారు దాదాపు 38 లక్షల మంది మాత్రమే ఉండగా, వీరిలో కేవలం 27 లక్షల 44 వేల మందికి మాత్రమే సరియైన గుర్తింపు ఉందని, అందుచేత వీరిని మాత్రమే తుది ఓటర్ల జాబితాలో చేర్చుతామని ఎలక్షన్ కమీషన్ చెప్పడం ఎంతవరకు సమంజసమని, ఓటు హక్కును కాపాడడంలో పూర్తిగా విఫలమైన ఎలక్షన్ కమీషన్ బాధ్యతారాహిత్యమైన, నిర్లక్ష్యమైన వ్యవహారం, విధి నిర్వహణను దొనికెన తీవ్రంగా దుయ్యబట్టారు.
ప్రత్యేక పరిస్థితులు నెలకొన్న బీహార్, పశ్చిమ బెంగాల్, గోవా లాంటి ఇతర రాష్ట్రాల్లో జరిగిన "సర్"తో ముడి పెట్టకుండా ప్రక్రియ సజావుగా సాగడానికి అనుకూలంగా ఉన్న మన రాష్ట్రంలో చిత్ర విచిత్రమైన నిబంధనలు పెట్టి ప్రజలను ఇబ్బందులపాలు చేయకుండా, సిబ్బందికి కూడా తలనొప్పి కలిగించకుండా ప్రస్తుతం జరుగుతున్న "సర్" ప్రక్రియ విధివిధానాలను, నిబంధనలను సంస్కరించి సులభతరం చేసి, సంబంధిత సిబ్బందికి, అధికార యంత్రాంగానికి పూర్తి సమాచారంతో అవగాహన కల్పించి ప్రజలకు సహకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాలని కుమారస్వామి ఈసీని కోరారు. అలా కాదూ కూడదు, మేము చెప్పిందే వేదం, ఇది ఇలాగే జరగాలంటే మాత్రం ఇప్పట్లో ఈ "సర్" ప్రక్రియకు పరిష్కారం లభించదని, ఇంకా ఎన్ని సార్లు గడువులు పొడిగించినా సాధ్యమయ్యే పని కాదని, దీంతో అనవసరంగా కాలయాపన జరగడమే తప్ప మరే విధమైన ఫలితం ఉండదని దొనికెన అన్నారు. ప్రజలు పనులన్నీ మానుకొని ఈ పనినే పెట్టుకొని తమ సమయాన్ని, డబ్బును వృధా చేసుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్నందున సమస్యను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని దొనికెన కుమారస్వామి సూచించారు.

## కాంట్రాక్టర్ల జేబులు నింపే దోపిడీ ఏజెండా నడవనివ్వం

**- రామగుండం మున్సిపల్ కౌన్సిల్‌లో సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య రణభేరి**

ప్రజా వాయిస్ గోదావరిఖని
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రెండవ సాధారణ సమావేశంలో కార్పొరేషన్ ఏజెండాపై సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత ఏజెండా ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా, కేవలం కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకే రూపొందించారని ఆయన విమర్శించారు. ?మహానగర పాలక సంస్థ సమావేశంలో 41వ డివిజన్ సమస్యలతో పాటు పలు ప్రజాధనం దుర్వినియోగ అంశాలపై సూర్య నిలదీశారు. 41వ డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి, దుర్వాసనతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రధాన నాలాను సర్వే చేసి ప్యాచ్ వర్క్ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అందుబాటులో ఉన్న 10 గుంటల ఖాళీ స్థలంలో మహిళా భవన్ నిర్మించాలని కోరారు. గతంలో పట్టణ ప్రణాళిక నిధుల నుంచి రూ. 35 లక్షలు కేటాయించినా చెట్లు ఎండిపోయాయని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపిన తర్వాతే రూ. 64 లక్షల వనమహోత్సవం ఏజెండాను ముందుకు తీసుకురావాలని స్పష్టం చేశారు. ?సద్దుల బతుకమ్మ పండుగ లైటింగ్ కోసం రూ. 22 లక్షలు కేటాయించడం సరికాదని, ఆ నిధులతో కొత్త లైట్లే కొనుగోలు చేయవచ్చని సూచించారు. పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఒప్పందం వల్ల కార్పొరేషన్‌కు దాదాపు రూ. 4.5 కోట్లు నష్టం వాటిల్లుతోందని, ఆ నిధులతో మున్సిపల్ ఎలక్ట్రికల్ విభాగాన్ని బలోపేతం చేసుకోవచ్చన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రాజెక్ట్ డిపిఆర్ లను సొంత ఇంజనీరింగ్ విభాగంతోనే తయారు చేయిస్తే కన్సల్టెన్సీల ఖర్చులు కలసివస్తాయని సలహా ఇచ్చారు. ఇంకుడు గుంతల కోసం రూ. 60 లక్షలు కేటాయించే అధికారులు, ఆఫీసు వెనుక ట్యాంకర్ నీళ్లు వృథా కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. ?కార్పొరేటర్ల మొబైళ్ల కోసం కేటాయించిన రూ. 30 లక్షలను అంత్యక్రియల సహాయక నిధికి మళ్లించి పేదలకు అండగా నిలవాలని, టేబుల్ ఏజెండాలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ వెనుక ఎండకు, వానకు పడివున్న వాహనాలకు టెక్నికల్ టీమ్‌తో అంచనాలు వేయించి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపంపై క్వాలిటీ కంట్రోల్ ఎంక్వైరీ జరిపించాలని కోరారు. కమిషనర్ తరుచూ అధికారుల జీతాలు ఆపడం సరికాదని విమర్శించారు. అలాగే మహిళా కార్పొరేటర్‌కు కలెక్టర్ జారీ చేసిన నోటీసును వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజాప్రతినిధులను అణచివేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. కౌన్సిల్ సమావేశాల మినిట్స్, గత తీర్మానాలపై తీసుకున్న చర్యల వివరాలను అధికారులు తక్షణమే సభలో బహిర్గతం చేయాలని మార్కపురి సూర్య డిమాండ్ చేశారు.





# అలరించిన 'కుమ్మరివాడ గణపయ్య' శోభాయాత్ర

## భక్తజన సంద్రమైన నారాయణపురం..

### గణపతి బప్పా... నామస్మరణలతో విగ్నేశ్వరునికి వీడ్కోలు

**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలు ముగించుకున్న వినాయక నిమజ్జన వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. కుమ్మరి వీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహ నిమజ్జన శోభాయాత్రను స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.?శోభాయాత్ర సందర్భంగా పూర వీధుల గుండా సాగిన ఊరేగింపు ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనంగా నిలిచింది. ఒకవైపు మార్మోగిన డీజే సప్పుళ్లు, యువకుల ఉత్సాహభరితమైన ఆటపాటలు ఆకట్టుకోగా.. మరొకవైపు మహిళల భక్తిపరమైన బతుకమ్మలు, వృద్ధుల ఆధ్యాత్మిక భజనలు నిమజ్జనోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..గణపతి బప్పా మోరియా నామస్మరణలతో నారాయణపురం వీధులన్నీ వినాయక మయమయ్యాయి. ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు



# ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెంచే చర్యలు ఉపసంహరించుకోవాలి

## - జీవో నంబర్ 25ను సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి

**ప్రజా వాయిస్ దౌల్తాబాద్, సెప్టెంబర్ 25:**

ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెంచే చర్యలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎస్‌జీటీ ఉపాధ్యాయ సంఘం దౌల్తాబాద్ మండల శాఖ అధ్యక్షుడు దేవీసింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా మధ్యాహ్న భోజన సమయంలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవీసింగ్ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) పేరుతో ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపై అదనపు పని భారం మోపడం సరికాదన్నారు. జీవో నంబర్ 25ను సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, ఉపాధ్యాయ--విద్యార్థి నిష్పత్తిని 1:20కి తగ్గించాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనేతర బాధ్యతల నుంచి మినహాయించి, పూర్తిస్థాయిలో బోధనపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన..

## పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచ్ శ్రీనివాస్

**ప్రజా వాయిస్ -**

దుబ్బాక (సెప్టెంబర్ 25):సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పోషకాహారాన్ని సరిగ్గా తీసుకున్నప్పుడే పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల సాధ్యమవుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా నాటే ప్రతీ మొక్క భవిష్యత్తులో స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తుందని, ప్రతీ విద్యార్థి బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి వంటలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పిల్లలకు గుడ్డుతో కూడిన నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని వంట నిర్వాహకులకు సర్పంచ్ సూచించారు.





# నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో మోడల్‌గా కొండూరు గ్రామ సామాజిక-వనరుల చిత్రపట ప్రదర్శన

## సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో కొండూరు అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సర్పంచ్ కేతూరి ధర్మతేజ

**ప్రజా వాయిస్ నాగర్ కర్నూల్ సెప్టెంబర్25**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా వ్యాప్తంగా సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎదీ+ రాంజీ ఆధ్వర్యంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్లానింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా పెంట్లవెల్లి మండల పరిధిలోని కొండూరు గ్రామ సామాజిక-వనరుల చిత్రపటాన్ని జిల్లా సర్పంచులకు అవగాహన కల్పించేందుకు మోడల్‌గా ప్రత్యేకంగా ప్రదర్శించారు.జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయం ,అదనపు ఐ=ఐూ రాజేశ్వరి గారు,ఐూ శ్రీరామ్ గారితో పాటు జిల్లా నలుమూలల నుంచి హాజరైన సర్పంచుల సమక్షంలో కొండూరు గ్రామ సామాజిక--వనరుల చిత్రపటాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా కొండూరు గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలు,గ్రామంలో అందుబాటులో ఉన్న సహజ,సామాజిక వనరులు,అలాగే భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులకు వివరించారు,గ్రామంలోని సమస్యలు,అందుబాటులో ఉన్న వనరులు,ప్రజల అవసరాలను చిత్రపటం ద్వారా స్పష్టంగా గుర్తించి,గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించడంలో సామాజిక--వనరుల చిత్రపటం కీలకంగా ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారుఈ చిత్రపట రూపకల్పనలో పెంట్లవెల్లి మండల ఞూ మోహన్ కృష్ణ గ్రామంలోని వివిధ అంశాలను చిత్రపటాల ద్వారా స్పష్టంగా వివరించారు,జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో కొండూరు గ్రామ సామాజిక--వనరుల చిత్రపటం మోడల్‌గా ప్రదర్శించబడటం గ్రామ అభివృద్ధి ప్రణాళికలకు లభించిన గుర్తింపుగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు



# పల్లెల్లో పార్టీ పటిష్టతకు కాంగ్రెస్ చర్యలు

**ప్రజా వాయిస్ దౌల్తాబాద్, సెప్టెంబర్ 25:**

గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి, దొమ్మాట, ముబారస్‌పూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను ఎంపిక చేశారు.సూరంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండి కృష్ణ, ఉపాధ్యక్షులుగా దండు భూపాల్, జి.రాజు, దొమ్మాట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా కమ్మరి స్వామిచారి, ముబారస్‌పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చిలుక బిక్షపతి, ఉపాధ్యక్షులుగా జీ.సాయిబాబా, ఆర్.పోచయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీకి కార్యకర్తలే ప్రధాన బలమని అన్నారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వామి, డైరెక్టర్ పడాల మల్లేశం, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొల్లం రాజేష్, మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, తలారి ఏసు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# వర్ధన్నపేట వైన్స్‌లలో దొంగల బీభత్సం

## రేణుక ఎల్లమ్మ, మల్లికార్జున వైన్స్‌లలో నగదు చోరీ

## రంగంలోకి దిగిన పోలీసులు ఎస్సై సాయిబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు ముమ్మరం

**వర్ధన్నపేట ప్రజా వాయిస్**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించినట్లు సమాచారం. పట్టణంలోని రేణుక ఎల్లమ్మ వైన్స్, మల్లికార్జున వైన్స్‌లలో నగదు చోరీ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో వైన్స్ నిర్వాహకుల్లో ఆందోళన నెలకొంది.ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు పోలీసు సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. ఘటనాస్థలాలను పరిశీలించి, చోరీకి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. వైన్స్ పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ దొంగల ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.అసలు ఎంత నగదు చోరీకి గురైంది? దొంగతనం ఎలా జరిగింది? ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారు? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం చోరీకి గురైన నగదు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు పూర్తయితేనే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఈసం పుష్ప ఎన్నిక

**ప్రజా వాయిస్ కొత్తగూడ**



కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా బత్తుల పల్లి గ్రామ సర్పంచ్ ఈసం పుష్ప ఎన్నిక కాగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు మంత్రి సీతక్క కి, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి, నియోజకవర్గ మండలనాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మహిళా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ?తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈసం పుష్ప కి శు భాకాంక్షలు తెలిపారు.

# చేయూత పెన్షన్ల ఎంక్వయిరీ ప్రక్రియను పరిశీలించిన హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**ప్రజా వాయిస్ : హాలియా :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా హాలియా పురపాలక సంఘం పరిధిలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారుల ఎంక్వయిరీ ప్రక్రియ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పెన్షన్ దరఖాస్తుదారుల ఎంక్వయిరీ ప్రక్రియను పరిశీలించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులను గుర్తించే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలను పరిశీలించాలని సూచించారు.చైర్మన్ తో పాటు స్పెషల్ ఆఫీసర్ చింతపల్లి రవీందర్, సంబంధిత వార్డు ఆఫీసర్లు కలిసి అన్ని వార్డుల్లో నూతనంగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఎంక్వయిరీ ప్రక్రియలో పాల్గొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి పారదర్శకంగా ఎంక్వయిరీ ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు తెలిపారు.

# భూ రికార్డుల మాయాజాలం..అధికారులపై వేటు.!

## రూ.30 లక్షల వ్యవహారంతో 9.05 ఎకరాల రికార్డులు తారుమారు చేశారన్న ఆరోపణలు

## ప్రజా వాయిస్ కథనానికి అధికారుల తక్షణ స్పందన

## తహసీల్దార్‌కు షోకాజ్.. సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్




ప్రజా వాయిస్
భూ రికార్డుల మార్పిడికి అడ్డాగా గుండాల తహసీల్దార్ కార్యాలయం!
- 30 లక్షల తీసుకొని 9 ఎకరాల భూ రికార్డులు మాయం!
- సర్వే నెంబర్లు మార్చారని బాధితుడి లక్ష్మారెడ్డి ఆరోపణ

**ప్రజా వాయిస్,గుండాల:**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డుల మార్పులు, అక్రమ రిజిస్ట్రేషన్లపై వచ్చిన ఆరోపణలు అధికారుల్లో కదలిక తెచ్చాయి. నూనెగూడెం గ్రామంలోని సర్వే నంబర్లు 237, 238లోని 9.05 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డుల్లో మార్పులు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆలేటి లక్ష్మారెడ్డి చేసిన ఫిర్యాదుపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ అంశంపై 'ప్రజా వాయిస్'లో ఈ నెల 24న ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం.. బాధ్యులపై చర్యలకు ఉపక్రమించింది.

**తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసు**

భూ రికార్డుల వ్యవహారంలో తహసీల్దార్ హరికృష్ణకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు సీనియర్ అసిస్టెంట్ బి. శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా కార్యాలయ పరిధి దాటి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

**ఫీల్డ్ ఎంక్వయిరీ లేకుండానే..**

నూనెగూడెం గ్రామంలోని 237, 238 సర్వే నంబర్లకు చెందిన 9.05 ఎకరాల భూమికి సంబంధించి క్షేత్రస్థాయి విచారణ నిర్వహించకుండానే రికార్డులు మార్చి రిజిస్ట్రేషన్‌కు అనుమతులు ఇచ్చారన్న




ఆరోపణలు వెల్లువెత్తాయి. భూ రికార్డుల్లో సర్వే నంబర్లు మార్చారని, ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు చేతులు మారాయన్న ఆరోపణలు కూడా ఫిర్యాదులో ఉన్నట్లు సమాచారం.

**కథనం వెలువడిన వెంటనే కదిలిన యంత్రాంగం**

భూ రికార్డుల మార్పులు, అక్రమ రిజిస్ట్రేషన్‌పై బాధితుల ఆరోపణలను వెలుగులోకి తెస్తూ 'ప్రజా వాయిస్'లో ప్రచురితమైన కథనం అధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. విచారణలో వచ్చిన అంశాల ఆధారంగా తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసు, సీనియర్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు పడింది. భూ రికార్డుల వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉందన్నది విచారణలో తేలాల్సి ఉంది.




# అఖిల భారత రైతు కూలి సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## అరుణోదయడప్పుకళాకారులతో విస్తృత ప్రచారం

**ప్రజా వాయిస్ కొత్త గూడ**

ఈనెల 28,29,30 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు అఖిలభారత రైతుకూలి సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడ సంతాలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య డప్పుదళం కామ్రేడ్స్ తో బహిరంగ సభ కరపత్రాలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యాక్షులు పాల్గొనిమాట్లాడుతూ భారత వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేస్తూతీవ్రసంక్షోభంలోకి నెట్టి వేస్తూ స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయ రంగాన్ని ప్రైవేట్ పరం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతూ ఈనెల 28,29,30 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరుగు ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభలను రైతులు,కూలీలు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు విద్యార్థి మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలని వారుపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులుభూక్య పూర్ణచందర్ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు,గజ్జి సోమయ్య, మండలప్రధానకార్యదర్శి,రాజమల్లు,బుర్కా బుచ్చి రాములు పార్టీ మండల కార్యదర్శి, నిర్మల,రామ్ సింగ్, రామ్ చందర్, జామల,రాజా, భిక్న, అచ్చు,హేమ్లు,పూలక్కప్రభాకర్,నాగేష్,జక్కులసమ్మయ్య, బంగారులక్ష్మియ్య, తదితరులుపాల్గొన్నారు.




# డిగ్రీ కళాశాల తరలింపు యత్నం

## ఉధృత పోరాటానికి విద్యార్థి యువతసిద్ధం

**ప్రజా వాయిస్ మంథని**

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తరలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. 1979 నాటి పోరాటాలు, 100 రోజుల నిరాహార దీక్షల ఫలితంగా సాధించుకున్న ఈ కళాశాలను తరలించడం విద్యాభివృద్ధిలో తిరోగమన చర్య అని 'మంథని విద్యార్థి యువత' వ్యవస్థాపకులు కొండేల మారుతి స్పష్టం చేశారు. శుక్రవారం డబ్ల్యుజే ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?2012లో మల్లెపల్లి వద్ద సొంత భవనంలోకి మారి నాక్ బి' గ్రేడ్ సాధించిన సంస్థ ను విస్తరించి పీజీ కోర్సులు తెస్తామని గతంలో ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని, ఇప్పుడు ఉన్న కళాశాలనే తరలించడం సమంజసం కాదని పేర్కొన్నారు. కళాశాలను తరలిస్తే ఉన్న ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారే ప్రమాదముందన్నారు. కళాశాల పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా డిగ్రీ కళాశాల సంరక్షణ మండలిని ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధపడి పోరాడతామని హెచ్చరించారు.





# సేవకు దక్కే గుర్తింపు నిజమైన విజయానికి నిదర్శనం

## ఓబీసీ మండల అధ్యక్షులుగా నోముల ప్రశాంత్ యాదవ్ నియామకం

**ప్రజా వాయిస్ కొత్తగూడ**

ఓబీసీ మండల అధ్యక్షులు గా నోముల ప్రశాంత్ యాదవ్,ఓబీసీ మండల ప్రధానకార్యదర్శి గా యాదగిరి కిరణ్ కుమార్ లను రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండలకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్ ప్రకటించారు. ఈసందర్బంగా ఎన్నికైన కొత్తగూడ ఓబీసీ మండల అధ్యక్షులు నోముల ప్రశాంత్ యాదవ్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ....తమ పై నమ్మకంతో ఈ బాధ్యత లు అప్పగించిన పార్టీ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తమ ఎన్నికకు సహకరించిన మంత్రి సీతక్క కి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గోదావరి వరద పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

**శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలు వినియోగించకండి**

**దెబ్బతిన్న బ్రిడ్జి పనికి మరమ్మత్తులు కొనసాగించాలి..**

**క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**

**ప్రజా వాయిస్ భద్రాద్రి కొత్తగూడెం:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసే బారి వర్షాలు జిల్లాలో వర్షాల కారణంగా గోదావరి వరద పరిస్థితిపై జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షపాతం, గోదావరి నీటిమట్టం, రహదారులు, వంతెనలు, పాఠశాలలు, పంటలు, ఇళ్ల నష్టంపై మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాణహిత నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం నీటిమట్టం 25 నుంచి 30 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, సిబ్బంది విధులను పర్యవేక్షించాలని ఆదేశించారు.జిల్లాలోని పాత వంతెనలు, కల్వర్టులు, రహదారులను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న బ్రిడ్జి పనికి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు ప్రస్తుతం వర్షాలతో పంటలకు ఎలాంటి నష్టం లేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.



క్షేత్రస్థాయిలో పంటలు, ఇళ్ల నష్టం తదితర పరిస్థితులను పరిశీలించి నష్టం ఉంటే వెంటనే నివేదించాలని కలెక్టర్ సూచించారు.అధికారులు హెడ్‌క్వార్టర్లలో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తాం

**ప్రజా సమస్యల'పై పోరాడాలి.. ములుగు గడ్డ:పై గులాబీ జెండా ఎగరాలి**

**బడే నాగజ్యోతి**

**మాజీ జడ్పీ చైర్ పర్సన్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ**

**ప్రజా ములుగు జిల్లా, సెప్టెంబర్ 25:/**

ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ములుగు మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల పార్టీ తాజా మాజీ అధ్యక్షుడు సనికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**కార్యకర్తలు అధైర్యపడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది**

పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని బడే నాగజ్యోతి అన్నారు. రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా కార్యకర్తలు అధైర్యపడకుండా ప్రజల్లో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.

**మూడేళ్ల'లో ములుగుకు ఏం చేశారో చెప్పాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తీరును ప్రజలకు వివరించాలని బడే నాగజ్యోతి అన్నారు. మంత్రి సీతక్క గెలిచి మూడేళ్లు పూర్తికావస్తున్న



నేపథ్యంలో ములుగు నియోజకవర్గంలో జరిగిన ప్రధాన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు విద్యుత్ సక్రమంగా అందించలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. 22ఏ భూముల అంశంలో ప్రజలు, రైతుల భూములపై ఆంక్షలు విధించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని తెలిపారు.

**గత బీఆర్ఎస్ అభివృద్ధిని ప్రజలకు వివరించాలి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ములుగు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు.

**యువత'కు పార్టీ కమిటీ'ల్లో పెద్దపీట**

రాబోయే పార్టీ కమిటీల్లో యువతకు పెద్దపీట వేస్తామని బడే నాగజ్యోతి తెలిపారు. యువకులు ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కార్యకర్తలంతా



సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ములుగు గడ్డ'పై గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని బడే నాగజ్యోతి అన్నారు.ఈ సమావేశంలో సనికొమ్ము రమేష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కోగిల లక్ష్మి, బైకని సాగర్, మాజీ ఎంపీపీ మురళి, సర్పంచులు వీరబోయిన రాజేందర్, తప్పెట్ల రాజేందర్, దాసరి సరిత రమేష్, కోరం సంతోష్, కుడుముల లక్ష్మీనారాయణ, పోరిక విజయరాం నాయక్, కాకి పురుషోత్తం, అకుతోట చంద్రమౌళి, ఉయ్యాల భద్రయ్య, వంకుడోతు రాందాస్, ముంజల బిక్షపతి, గరిగ రఘు, రసమల్ల సురేందర్, పైడిమల్ల భాస్కర్, గండి కుమార్, రాణప్రతాప్, ఎండీ యూనిస్, అనుముల సురేష్, అన్న తిరుపతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ భవనానికి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భూమిపూజ

**ప్రజావాయిస్/నిజామాబాద్ :** విద్యార్థులు, యువతకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో నూతన గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని బాపూజి వచనాలయం లో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మహేశ్కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.నాణ్యమైన పుస్తకాలతో పాటు డిజిటల్ వనరులు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. పుస్తక పఠనం జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆలోచనా విధానాన్ని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ప్రపంచం అరచేతిలోకి వచ్చిందన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిన విషయాలు ప్రస్తుత పరిస్థితుల్లో మరింత ప్రాసంగికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. సోషల్ మీడియాను యువత విచక్షణతో వినియోగించాలని సూచించారు. కేవలం వినోదానికే పరిమితం కాకుండా విద్య, విజ్ఞానం, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.కళాశాల విద్యార్థులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకుని పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలన్నారు. యువతలో గ్రంథాలయాల ప్రాధాన్యంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు.బనూతన గ్రంథాలయం నగర విద్యార్థులు, యువతతో పాటు ప్రజలందరికీ విజ్ఞాన కేంద్రంగా



నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రంథాలయ నిర్వాహకులు పాల్గొన్నారు

# బల్మూర్‌ను టార్గెట్ చేయడం సరికాదు

**ఎన్నికల వేళ ఆరోపణలెందుకు సేవలను మరచిపోవద్దు**

**దళిత, గిరిజన, బహుజన విద్యార్థులకు ఆయన అండగా నిలిచారు**

**గతంలో ఆయన సహకారం తీసుకున్న విషయం గుర్తులేదా?**

**విభేదాలుంటే పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలి..**

**బహిరంగ ఆరోపణలతో పార్టీకి నష్టమే**

**: విజ్ఞేశ్ కుమార్ కట్టుకూరి**

**ప్రజా వాయిస్,హైదరాబాద్:**

మాజీ రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి.. హైదరాబాద్ శాసనమండలి సభ్యుడు, ప్రభుత్వ విప్, మాజీ రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ బల్మూర్‌పై చేసిన ఆరోపణలపై విద్యార్థి కాంగ్రెస్ నేత విజ్ఞేశ్ కుమార్ కట్టుకూరి తీవ్రంగా స్పందించారు. బల్మూర్‌పై ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. దళితులు, గిరిజనులు, బహుజనుల పట్ల ఆయనకు ఉన్న అభిమానం, ఆప్యాయతలకు తానే ప్రత్యక్ష సాక్షినని తెలిపారు.కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేకుండా విద్యార్థులు, యువతను బల్మూర్ ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ప్రతిభను గుర్తించి అవకాశాలు కల్పిస్తూ ఎదగడానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. తనతోపాటు ఎంతోమంది దళిత విద్యార్థులు, యువకుల జీవితాల్లో ఆయన ప్రోత్సాహం చెరగని ముద్ర వేసిందన్నారు. తమకు బల్మూర్ కేవలం నాయకుడు మాత్రమే కాదని.. సోదరుడిగా, మార్గదర్శిగా అండగా నిలిచారని పేర్కొన్నారు.

**నాడు అండగా.. నేడు ఆరోపణలా.?**

వెంకటస్వామి రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బల్మూర్ ఆయనకు అండగా నిలిచారని విజ్ఞేశ్ గుర్తుచేశారు. ఆయన నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలకంగా సహకరించారని తెలిపారు. అప్పుడు బల్మూర్ నాయకత్వంలో కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడం తప్పుగా అనిపించలేదా? అని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికల సమయంలోనే ఆయనపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు.



**ఆరోపణలతో సేవలను మరచిపోవద్దు**

ఎవరో ఆరోపణలు చేసినంత మాత్రాన ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులు, దళితులు, బహుజనుల కోసం పనిచేసిన నాయకుడి సేవలను విస్మరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీలో బల్మూర్ స్థానం, ఆయన చేసిన సేవలు, ఆయనతో ఉన్న అనుబంధం గురించి అందరికీ తెలుసన్నారు.

**బహిరంగ లేఖలతో కార్యకర్తల్లో చీలికలు**

పార్టీలో ఏవైనా అభిప్రాయభేదాలు, అంతర్గత సమస్యలు ఉంటే పార్టీ పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించుకోవాలని విజ్ఞేశ్ సూచించారు. బహిరంగ లేఖల ద్వారా పరస్పర ఆరోపణలు చేసుకోవడం వల్ల కార్యకర్తల్లో అనవసర అపోహలు, విభేదాలు తలెత్తే అవకాశం ఉందన్నారు. వ్యక్తిగత విభేదాల కంటే పార్టీ ఐక్యత ముఖ్యమని స్పష్టం చేశారు.

**వాస్తవాలు మాట్లాడాలి**

బల్మూర్ ఎంతోమంది విద్యార్థులకు అండగా నిలిచారని, మాలాంటి యువత ఎదుగుదలకు ఆయన సహకారం ఎంతో ఉందని విజ్ఞేశ్ తెలిపారు. ఆరోపణల కంటే వాస్తవాలు.. వ్యక్తిగత అభిప్రాయభేదాల కంటే పార్టీ ఐక్యత.. రాజకీయాల కంటే అనుబంధం, నమ్మకం, సోదరభావం గొప్పవి అని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కులు, దళితులు, గిరిజనులు, బహుజనుల అభ్యున్నతి కోసం అందరూ ఐక్యంగా ముం

# అక్టోబర్ 5న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

## ఎమ్మార్పీఎస్ కరపత్రాల ఆవిష్కరణ

**మోటకొండూరు/సెప్టెంబరు 25(ప్రజా వాయిస్):-.** దళితుల సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు నుంచి భువనగిరి వరకు నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు.. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులకు అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని, అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి వెంకట్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్, జిల్లా గౌరవాధ్యక్షులు పోలేపాక బిక్షపతి పాల్గొన్నారు. అలాగే జిల్లా, మండల స్థాయి నాయకులు బొట్ల అనిల్, వెల్మజాల యాదయ్య, కలకుంట్ల రమేష్, బైరపాక సురేష్, వంగపల్లి చిరంజీవి,



ముద్దేపాక కృష్ణ, కూరేళ్ల మచ్చగిరి, ఇటికాల బాలరాజు, బోగారం మురళి, జేరిపోతుల గిరి, దత్తారం నరేష్, గంధమల్ల చంద్రయ్య, కొల్లూరి మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సహకార సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**ప్రజా వాయిస్/అడ్డగూడూరు:**
సహకార సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు అందించే విధానాన్ని మరింత సులభతరం చేశారన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున యాసంగిలో పంటలు సాగు చేసే రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేక వ్యవసాయ రంగానికి కావలసిన సాగునీరు లభించడం లేదని దానిని దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేసుకోవాలని



కోరారు. గత రెండు సంవత్సరాల నుండి సహకార సంఘం ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోల్ల నివేదిక మరియు రైతులకు అందిస్తున్న ఎరువులు విత్తనాల పూర్తి నివేదికను తమకు అందజేయాలని సీఈవో వెంకటేశ్వర్లును ఆదేశించారు. సహకార సంఘం కార్యాలయం నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**చెక్ డ్యాంల నిర్మాణంతో రైతాంగానికి మేలు**

చెక్ డ్యాంల నిర్మాణంతో రైతాంగానికి ఎంతో మేలు చేకూరిందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ధర్మారం బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాం జల కలను సంతరించుకొని అలుగు పోస్తుండడంతో వాగులో ప్రవహిస్తున్న జలాలకు ఎమ్మెల్యే పసుపు, కుంకుమ చల్లి పూజలు నిర్వహించారు. చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగి సాగునీరు పుష్కలంగా లభిస్తుందని అన్నారు. అనంతరం ధర్మారం గ్రామంలో నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విద్యాసాగర్, సోమన్న, ఆయా గ్రామాల సర్పంచులు రాచకొండ రమేష్ లింగస్వామి శ్రీకాంత్, అంబేద్కర్, బాలశౌరి, సింగిల్ విండో డైరెక్టర్లు నర్సిరెడ్డి, అశోక్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు జోజి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేకల పవన్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, సురేష్, సోమిరెడ్డి, రవీందర్ రావు, వీరయ్య, నరేష్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి

### బాధిత కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సాయం
### గణపతి మండపాల సందర్శన, ప్రత్యేక పూజలు

**మోటకొండూరు, సెప్టెంబరు 25 (ప్రజా వాయిస్):-**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి విస్తృతంగా పర్యటించారు. పలువురి మరణవార్తలు తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అలాగే చందేపల్లిలో గణపతిని దర్శించుకున్నారు.

**కాటేపల్లిలో పరామర్శ...**
మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధుసూధన్ రెడ్డి కుమార్తె పల్లవి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న సంజీవరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పల్లవి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తన వంతుగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.



.....చాడలో రెండు కుటుంబాలకు నివాళులు...
చాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దేవల్ల యాకుబ్ మృతి చెందగా, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. యాకుబ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, అదే గ్రామానికి చెందిన చాడ సుగునందన్ రెడ్డి తల్లి చాడ కృష్ణదేవి ఈ రోజు మరణించడంతో ఆమె భౌతికకాయానికి కూడా ఆయన పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

**.....చందేపల్లిలో గణేశ్ దర్శనం...**



అనంతరం మండలంలోని చందేపల్లి గ్రామంలో ఏకాదంతాయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సంజీవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏనుగు సుదర్శన రెడ్డి, పచ్చిమట్ల మధు గౌడ్, మాధవి బాబూ గౌడ్, ఏనుగు రాజీ రెడ్డి, పబ్బతి జయంత్ రెడ్డి, బెజ్జంకి మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ భూమయ్య, వెంకటేష్, మహిపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- **డిసెంబర్ 1, 2న చలో ఆక్యుపై ఢిల్లీ**
- **కార్మిక విధానాలను నిరసిస్తూ పోరాటం**
- **కార్మిక హక్కులు, భద్రతను కాపాడాలి**
- **ఆక్యుపై ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**
- **సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె. మల్లికార్జున్**



**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :** కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె. మల్లికార్జున్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1, 2న నిర్వహించనున్న చలో ఆక్యుపై ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పరిధిలోని ఆర్ఎంఎల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆక్యుపై ఢిల్లీ కార్యక్రమానికి వెళ్లే వాలంటీర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికులకు నష్టదాయకంగా ఉన్నాయని సీఐటీయూ భావిస్తోందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను పరిరక్షించేందుకు లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన కాలం నుంచి, స్వాతంత్ర్యం అనంతరం కార్మికులు పోరాడి సాధించుకున్న పలు కార్మిక చట్టాలను రద్దు చేశారని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని మల్లికార్జున్ అన్నారు. కార్మిక శాఖ, ఫ్యాక్టరీ తనిఖీల వ్యవస్థలో మార్పుల వల్ల కార్మికుల భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాంట్రాక్టు, ఇతర విధానాల ద్వారా కార్మికులను నియమించుకుని పరిశ్రమల్లో ఉత్పత్తి కొనసాగించే విధంగా నిబంధనల్లో మార్పులు చేశారని ఆయన ఆరోపించారు. కార్మిక సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానాలను సీఐటీయూ వ్యతిరేకిస్తోందని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని మల్లికార్జున్ విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందన్నారు. విద్యుత్ చార్జీల వసూళ్ల విషయంలోనూ రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి విధానాల వల్ల సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 1, 2న సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఆక్యుపై ఢిల్లీ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, ఆర్ఎంఎల్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, బిక్షపతి, బండ్ల స్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్రావు, రవికుమార్, రంగారెడ్డి, రాజగోపాల్, స్వామి, మల్లయ్య, విమల తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన సదస్సు

### చీర్యాల గ్రామంలో PMEGP, PMF పథకాలపై అవగాహన
### దరఖాస్తు ఫారాల అందజేత

**ప్రజావాయిస్, కీసర :**
చీర్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (MSME)కు సంబంధించిన అధికారిణి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా PMEGP, PMF పథకాల ద్వారా సబ్సిడీతో రుణాలు పొందే అవకాశం, అలాగే వివిధ రంగాల్లో శిక్షణా శిబిరాలు నిర్వహించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తామని మహిళలకు వివరించారు. పథకాలపై ఆసక్తి ఉన్న మహిళలకు దరఖాస్తు ఫారాలను అందజేసి, వాటిని పూర్తి చేసి సంబంధిత అధికారులకు సమర్పించేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముద్ర లోన్ లబ్ధిదారులు, డ్వాక్రా సంఘాల మహిళలు, కీసర డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. పలువురు మహిళలు దరఖాస్తు ఫారాలను నింపి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిల్లాల తిరుమలరెడ్డి, బోడ శ్రీనివాసరావు, కోల బాలరాజు యాదవ్, ఏలూరు సత్యనారాయణ, కోల మల్లేష్ యాదవ్, సింగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రామిడి ప్రభాకర్ రెడ్డి, బత్తుల కుమార్, శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుండి రోడ్డు గుంతలమయం

### పట్టించుకోని అధికారులు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ గుండి రోడ్డు ఏళ్లుగా గుంతలమయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. డీబీఎల్ కంపెనీ బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా, పక్కనే ఉన్న 600 మీటర్ల రోడ్డును మాత్రం పూర్తి చేయకుండా వదిలేసింది. దీనిపై గతంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా, డీబీఎల్ కంపెనీ ప్రతినిధులు రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు పనులు జరగలేదు. ఈ రోడ్డు గుండా జిల్లా కేంద్రానికి ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నా పరిస్థితిని పట్టించుకోవడం లేదు. గుంతల కారణంగా వాహనదారులు పడిపోయి గాయాలపాలై ఆస్పత్రి పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఈ రోడ్డునే పూర్తి చేయని అధికారులు, గ్రామాల్లోని రోడ్లను ఎలా పూర్తి చేస్తారని డివైఎఫ్ఐ ప్రశ్నించింది. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, సర్పంచ్ స్పందించి గుంతలతో నిండిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని, లేనిపక్షంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెల కార్తీక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కోశాధికారి దుర్గం నిఖిల్, స్థానికులు పవన్, శ్రీకాంత్, కళ్యాణ్, శశికాంత్, సాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 131 వ జయంతి ఉత్సవాల కమిటీ

### రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా రాచకొండ రమేష్ ఎంపిక



**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ 131 జయంతి ఉత్సవాల కమిటీ జీ.వో ప్రభుత్వం విడుదల చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి రజక వృత్తిదారులకు ఎన్నో రోజుల నుంచి సేవ చేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాచకొండ రమేష్ ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే జయంతి ఉత్సవాల కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎంపిక చేశారు. ఈ నేల 26 శనివారం రోజున రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలు జరుగానున్నాయని తెలిపారు. జయంతి ఉత్సవాల కమిటి కి నన్ను వైస్ చైర్మన్ గా ఎంపిక చేసిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి, రజక కార్పొరేషన్ చైర్మన్ దాసరాజుల అజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. 26 తారీకు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఉత్సవాల సభకు పెద్ద ఎత్తున రజకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు

# బాధిత కుటుంబానికి సంజీవ రెడ్డి ఆర్థిక సాయం



**మోటకొండూరు, సెప్టెంబరు 25 (ప్రజా వాయిస్):-**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధుసూధన్ రెడ్డి కుమార్తె పల్లవి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు యేల్లంల సంజీవరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పల్లవి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏనుగు సుదర్శన రెడ్డి, పచ్చిమట్ల మధు గౌడ్, మాధవి బాబూ గౌడ్, ఏనుగు రాజీ రెడ్డి, బెజ్జంకి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం ద్వారా గ్రామాలను పరిరక్షించుకోవాలి..

## విద్యార్థులు చదువుతో పాటు పరిశుభ్రతను బాధ్యతగా చేపట్టాలనీ ఎంపీఓ కూచన ప్రకాష్ పిలుపు..

**ప్రజా వాయిస్ వరంగల్ (రాయపర్తి):**
విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూనే, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతను తమ ప్రథమ బాధ్యతగా నిర్వర్తించాలని రాయపర్తి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కూచన ప్రకాష్ పిలుపునిచ్చారు. రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిర్ర వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీఓ కూచన ప్రకాష్ మాట్లాడుతూ, స్వచ్ఛమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన ఆలోచనలు, ఉన్నతమైన విద్య సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇళ్లతో పాటు పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో చొరవ చూపాలని సూచించారు. అనంతరం సర్పంచ్ చిర్ర వేణు మాట్లాడుతూ, గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి , ఎండి అజీమున్నీసా బేగం, ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి విజయేందర్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడుగుపాటు మృతురాలు లక్ష్మి కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యేమేఘారెడ్డి భరోసా

## మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందవలసిన సహాయాన్ని అందేలా కృషి చేస్తాను

## ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

**ప్రజా వాయిస్.. వనపర్తి**
వనపర్తి జిల్లాపెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన లక్ష్మీ కుటుంబ సభ్యులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. లక్ష్మీ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను



ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఏ సమయంలోనైనా కుటుంబానికి అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో పొలాలు, చెట్ల కింద ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సూగూరు మాజీ సర్పంచ్ కాటామోని రాజశేఖర్ గౌడ్ పెబ్బేర్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ ప్రజెంట్ పెబ్బేరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, విజయ వర్ధన్ రెడ్డి, సురేందర్ గౌడ్, సూగూరు కాంగ్రెస్ నాయకులు కురుమూర్తి, నరసింహనాయుడు, వెంకటేష్ సాగర్, గంధం రాజశేఖర్, రంజిత్ కుమార్, యుగంధర్ రెడ్డి, అయ్యల్ యాదవ్. వనం మల్లేష్, నందీశ్వర్, నరేందర్ కుమార్, రాముడు, మండగిరి రాముడు చంద్రకాంత్ యాదవ్, మండగిరి రాధాకృష్ణ, చిన్నయ్య, రామలక్ష్మి యాదవ్ స్వామి యాదవ్ వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు మరింత భరోసా

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మహా అద్భుతం

## 21వ వార్డు కౌన్సిలర్ కట్టెపోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్

**ప్రజా వాయిస్,కోదాడ:**
కోదాడ పట్టణంలోని 21వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కట్టెపోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ



చేశారు. అనంతరం మాట్లాడుతూ..తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులందరూ తమ తమ రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కార్డులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టడం మహా అద్భుతమైన నిర్ణయమన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందేలా ఈ కార్డులు దోహదపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ జ్యోతి శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# జిల్లాలోని చెరువులను అదనపు నీటితో నింపుతాం

## పాలేరు ప్రాజెక్ట్, భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

## రైతులకు నమ్మకం కలిగించేలా పారదర్శకంగా రీ-సర్వే: కలెక్టర్ దివాకర టి.ఎస్.

## అస్తవ్యస్త రికార్డులకు చరమగీతం.. రైతులకు క్లీన్ టైటిల్సే ధ్యేయం: కొడాలి గోవిందరావు





**ప్రజా వాయిస్ ఖమ్మం:**
ఎగువ ప్రాంతాల నుంచి పాలేరు జలాశయానికి వస్తున్న వరద నీటిని ఏమాత్రం వృథా కాకుండా గ్రామాల చెరువులకు మళ్లిస్తూ, సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపడుతున్నామని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఆయన.. రిజర్వాయర్‌లో నీటి మట్టం, అలుగు, కాలువల ద్వారా ప్రవాహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం పలు గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ భూ రీ-సర్వే పనులను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని చెరువుల్లో ప్రస్తుతం 25 నుంచి 30 శాతం వరకు నీరు చేరిందని, సాగర్ ఎడమ కాలువ, పాలేరు పాత కాలువ, భక్త రామదాసు, మంచుకొండ ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులను వేగంగా నింపే చర్యలు చేపట్టామన్నారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అత్యవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కొంగర, కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలో ఆధునిక సాంకేతిక పరికరాలతో రోవర్, ట్యాబ్ నిర్వహిస్తున్న డిజిటల్ సర్వేను కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను కలెక్టర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, అభ్యంతరాలను ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం కొడాలి గోవిందరావు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా రైతాంగాన్ని వేధిస్తున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రీ-సర్వే చేపట్టిందన్నారు. గతంలో అస్తవ్యస్త రికార్డులతో అన్నదాతలు కార్యాలయాల చుట్టూ తిరిగే దుస్థితి ఉండేదని, ఆ సమస్యలను సమూలంగా రూపుమాపడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పొరుగు రైతుల సమక్షంలో, కళ్ల ముందే కొలతలు వేస్తూ నిష్పక్షపాతంగా హద్దులు నిర్ణయిస్తున్నారని, ఎలాంటి పైరవీలు, లొసుగులకు తావులేకుండా క్లీన్ టైటిల్స్ అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రైతులంతా స్వచ్ఛందంగా పాల్గొని రెవెన్యూ యంత్రాంగానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరాస్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే ఏడీ రాజేందర్, డీఈఈ రమేశ్ రెడ్డి, కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గురువులకు ఘన సత్కారం

## అనంతగిరి మండలానికి 13 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక.. జిల్లా స్థాయి అవార్డులకు ఇద్దరు ఎంపిక

## విద్యార్థుల నమోదును 15,20 శాతం పెంచాలి: తహసీల్దార్ కమలాకర్

**ప్రజా వాయిస్,అనంతగిరి:**
గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని అనంతగిరి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 13 మందితో పాటు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఇద్దరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసీల్దార్ కమలాకర్ మాట్లాడుతూ అనంతగిరి మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి అవార్డులకు ఎంపిక కావడం, మరో 13 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు మరింత కృషి చేసి వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదును కనీసం 15 నుంచి 20 శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, లక్ష్మీ నరసయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమా, సుజాత, వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మండవ ఉపేందర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు జహీర్, ఎస్టీయూ మండల అధ్యక్షుడు ఖాసిం, టీజీయూఎస్ మండల అధ్యక్షుడు భూక్య వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్లు రంగయ్య, నాంచారయ్య, శేఖర్, నాగేందర్‌రెడ్డి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల భూముల పైన 22ఏ నిషేధం ఎత్తివేయాలి

## రైతుల పక్షాన పోరాటానికి సిద్ధం
## పేద రైతుల భూముల జోలికి వెళ్లొద్దు
## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్

**జిన్నారం ప్రజావాయిస్**
పంట పొలాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతుల భూములను 22 ఏ నుండి తొలగించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు అనంతారం గ్రామంలోని సర్వే నంబర్లు 173, 174లోని భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. పేద రైతులకు సంబంధించిన భూముల విషయంలో ప్రభుత్వం, అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని కోరారు.

**1965లోనే పేదలకు భూముల కేటాయింపు**
సర్వే నంబర్ 173లో మొత్తం 59 ఎకరాలు ఉండగా,



అవన్నీ పట్టా భూములేనని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సర్వే నంబర్ 174లో 110 ఎకరాల 21 గుంటల భూమి ఉండగా, అందులో 21 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమి అని, మిగతా భూములు పట్టా భూములని పేర్కొన్నారు. సర్వే నంబర్ 174లో 39.19 ఎకరాలను 1965లో ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల కోటా కింద కేటాయించిందని, అనంతరం కోర్టు ఆదేశాలతో విక్రయ హక్కులు పొంది 1975లో స్థానిక పేద రైతులకు విక్రయించినట్లు తెలిపారు. మరో సుమారు 50 ఎకరాలను కూడా అప్పటి ప్రభుత్వం 1965లో గ్రామంలోని పేద రైతులకు కేటాయించిందన్నారు.

**రికార్డులను పరిశీలించాలని డిమాండ్**
1978-79 రెవెన్యూ రికార్డుల్లో భూములు పొందిన రైతుల పేర్లు ఉన్నాయని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గతంలో ప్రభుత్వం పట్టాలు, రిజిస్ట్రేషన్లు కూడా చేసిన భూములను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం 173, 174 సర్వే నంబర్లలో 150 మందికి పైగా రైతులు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి అర్హత ఉన్న పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతులకు న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.
అనంతారం గ్రామ సర్పంచ్ శ్రీను, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు కుమార్ గౌడ్, చక్రపాణి, గ్రామ నాయకులు జింక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీల్లో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

- నిర్వాసితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తాం
- పరిహారం, పునరావాసం, ఇళ్ల స్థలాలపై సమీక్ష
- పెండింగ్ అంశాల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తాం
- ఎఫ్‌టీఎల్ పరిధిలో ప్లాట్లు వేయొద్దని అధికారులకు ఆదేశం
- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :**
కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. శుక్రవారం ములుగు మండలంలోని కొండపోచమ్మ సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీ, గజ్వేల్ పట్టణంలోని ముట్రాజ్‌పల్లి పరిధిలోని మల్లన్న సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్అండ్ఆర్ కాలనీలకు సంబంధించి పరిహారం, పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, ఇళ్ల స్థలాలు తదితర అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆయా అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. బడ్జెట్ మంజూరు అనంతరం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రయోజనాలు అర్హత మేరకు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో చెరువు పక్కన నిర్మాణాలు చేపడుతున్న నేపథ్యంలో చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులను నిర్ధారించాలని ములుగు తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎఫ్‌టీఎల్ పరిధికి ఆనుకుని ప్లాట్లు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్అండ్ఆర్ కాలనీల నిర్వాసితుల పునరావాసం కోసం భూసేకరణ చేసి, ఎవరికీ కేటాయించకుండా ఖాళీగా ఉన్న, ఎలాంటి నిర్మాణాలు చేపట్టని భూములను వెంటనే అధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆయా స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా, వాటిలో పంటలు సాగు చేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఆయా మండలాల తహసీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్అండ్ఆర్ కాలనీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం

### కొత్తగూడ మండల అభివృద్ధికి 14.65 కోట్లు మంజూరు చేసినందుకు
### కాంగ్రెస్ శ్రేణుల హర్షం
### మండలం లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు 600 మంజూరు

**ప్రజా వాయిస్ కొత్తగూడ**

కొత్తగూడ మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్కల ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ?14.65 కోట్ల ఎస్డీఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్ ఆధ్వర్యంలో మండలం లోని సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్ మాట్లాడుతూ... వెనుకబడిన కొత్తగూడ మండల అభివృద్ధిపై మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ పనులు ఇతర అభివృద్ధి పనుల కోసం భారీగా నిధులు విడుదల చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చబోతోందని పేర్కొన్నారు.?మండల ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతాయని, ప్రజల సుదీర్ఘకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అలాగే మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తో కొత్తగూడ మండలం లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు 600



మంజూరు చేసారనిఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి సర్పంచ్ లు మల్లెల భాగ్యమ్మ, ఈసం పుష్ప, సిరివెన్నల, వసంత, గొంది సోని, ఆలూరి కిరణ్, మల్లెల సందీప్, నునవత్ ఈర్య, ధనసరి ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

### కోదాడ 19వ వార్డులో 250 మందికి కార్డుల పంపిణీ

**ప్రజా వాయిస్,కోదాడ:**

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పలువురు నాయకులు పేర్కొన్నారు. కోదాడ పట్టణంలోని 19వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కోల్లా కోటిరెడ్డి ఆధ్వర్యంలో షాప్ నంబర్ 24 వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 250 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకుల పొందేందుకు మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు కూడా కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. 19వ వార్డులో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు ఒకేసారి స్మార్ట్ రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మనబోయిన వీరబాబు, మారెల్లి వెంకటరెడ్డి, కొనకంచి నాగేశ్వరరావు, లంకెల కుటుంబరెడ్డి, పంతంగి నారాయణ, తూములూరి సీతారామరాజు, టి. నాగేశ్వరరావు, కాంపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిమ్మాపూర్ శాఖ 37వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహణ

**ప్రజా వాయిస్ దుబ్బాక**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ 37వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్యాంక్ మేనేజర్ వీరేశ్ ఆధ్వర్యంలో, రీజినల్ ఆఫీస్ ప్రతినిధి పి. శరత్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై వినియోగదారుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో బ్యాంక్ పరిధిలోని తిమ్మాపూర్, పెద్ద గుండవెల్లి, పద్మనాభంపల్లి, కొండాపూర్, అప్పనపల్లి, మీరాపూర్ గ్రామాల సర్పంచులు పాల్గొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చెప్పినట్లుగా వినియోగదారుడే రారాజు అన్న భావనకు అనుగుణంగా బ్యాంక్ సేవలు ఉండాలని ఆకాంక్షించారు. రైతులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, వ్యాపారవేత్తలకు అలాగే విద్యార్థులకు సత్వరమే రుణాలు, బ్యాంకింగ్ సేవలు అందించాలని కోరారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో ఎవరైనా రుణాలు సకాలంలో చెల్లించని పక్షంలో ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే తగిన సహకారం అందిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది దినేష్, ప్రశాంత్, మాణిరి, గురుప్రీత్, హర్షిత, క్లర్క్ కృష్ణ, బ్యాంక్ మిత్రలు మరియు పెద్ద సంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నారు.



# వినాయక నవరాత్రుల్లో కుంకుమార్చన

**ప్రజా వాయిస్ దౌల్తాబాద్, సెప్టెంబర్ 25:**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక మండపం వద్ద వేద మంత్రోచ్చారణలు, భక్తుల పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుడికి అభిషేకం, పుష్పార్చన, నైవేద్యం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి సన్నిధిలో కుంకుమార్చన చేశారు. భక్తిపారవశ్యంతో మహిళలు గణనాథుడిని స్మరిస్తూ కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ గ్రామంలో ఆధ్యాత్మికత, భక్తిభావాన్ని పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. విఘ్నాలను తొలగించి గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.




# ఆరేళ్ల బాలికపై అత్యాచారం, హత్య.. నిందితుడికి జీవిత ఖైదు

- సుల్తానాబాద్ లో పెద్దపల్లి డీసీపీ మీడియా సమావేశం
- రూ.28 వేల జరిమానా.. బాధిత కుటుంబానికి రూ.3 లక్షల పరిహారం

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :**

ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ. 28 వేల జరిమానా విధిస్తూ పెద్దపల్లి ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. బాలిక కుటుంబానికి రూ. 3 లక్షల పరిహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థను కోర్టు ఆదేశించింది. 2024 జూన్ 13 న రాత్రి సుల్తానాబాద్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న బాలికను నిందితుడు ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మరుసటి రోజు బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలతో పాటు భౌతిక సాక్ష్యాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టు విచారణ సందర్భంగా కీలక ఆధారాలు, సాక్షులను సమర్థవంతంగా ప్రవేశపెట్టడంతో నిందితుడిపై నేరం రుజువైంది. కేసును విచారించిన పెద్దపల్లి ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె. స్వప్నరాణి నిందితుడికి జీవిత ఖైదు, రూ. 28 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పర్యవేక్షణలో, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేశారు.

**జర్నలిస్ట్ టీకే రమేష్ మృతికి సంతాపం :**

స్థానిక సీనియర్ జర్నలిస్ట్ టీకే రమేష్ మృతి పట్ల డీసీపీ భూక్య రామ్‌రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ, పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక మండల విలేకరులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకేన రవి, సీఐ రంజిత్‌రావు, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెల్లాపూర్‌లో 'ఫ్రైడే డ్రై డే'పై అవగాహన

**ప్రజా వాయిస్ దుబ్బాక, సెప్టెంబర్ 25:**

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ రెండో వార్డులో శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్,వార్డు కౌన్సిలర్ గంభీర్ పూర్ కనకరాజు సందర్శించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం వందన, ఆశా కార్యకర్తలు,బీజేపీ నాయకుడు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.





# గణనాథుని కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి
### భక్తిశ్రద్ధలతో గణేష్ మండపాల్లో చైర్మన్ ప్రత్యేక పూజలు
### లక్ష్మాపూర్‌లో ఘనంగా గణనాథుడి దర్శనం
### విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

**మేడ్చల్, శామీర్ పేట / ప్రజా వాయిస్ :**

విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ప్రశాంతంగా జీవించాలని మున్సిపల్ చైర్మన్ జాము రవి ఆకాంక్షించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శు క్రవారం లక్ష్మాపూర్ గ్రామంలోని వివిధ గణేష్ మండపాలను ఆయన సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, నిర్వాహకులతో ఉత్సవాల ఏర్పాట్లపై మాట్లాడారు. ఈ సందర్భంగా జాము రవి మాట్లాడుతూ...... గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీరజ్ గౌడ్, నాయకులు కామిడి బాబుదొర, పి. నాగరాజు, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, కటికల గోపి, బందెల ప్రభాకర్, కొల విద్యాకర్, పి. బాలేష్, రామసేన యూత్ నిర్వాహకులు తాటికొండ కార్తీక్ గౌడ్, కటికల లక్ష్మి ముదిరాజ్, కటికల అభి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 70వ ఎస్ జి ఎఫ్ ఐ నియోజకవర్గస్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన సర్పంచ్ పగడాల పున్నమ్మ - సైదులు యాదవ్

**ప్రజా వాయిస్:– తిరుమలగిరి**

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ ఎస్ జి ఎఫ్ ఐ నియోజకవర్గస్థాయి క్రీడలను స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ –సైదులు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల,నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు శారీరక దారుఢ్యాన్ని వృద్ధి చేస్తారని అన్నారు. క్రీడల వలన గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెతికి తీయడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడలలో విద్యార్థులు విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే శ్రీనివాస్, మత్స్యకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ ముదిరాజ్, రిటైర్డ్ పి ఈ టి పసుపులేటి నరసింహారావు, పీడీలు సత్యనారాయణ, వెంకట్రామిరెడ్డి, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల పీఈటీలు, మహిళా పిటిలు గ్రామస్తులు నల్లబోతు వెంకటేశ్వర్లు, జూపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలి: జీఎస్ రెడ్డి

**మాడ్గులపల్లి, ప్రజావాయిస్**



రైతులు బ్యాంకు నుంచి పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వర ధర్ రెడ్డి కోరారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం సీత్యాతండగ్రామపంచాయతీ లో పలువురు రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘంలో వ్యవసాయ పెట్టుబడి కోసం తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. రైతులు రుణాలను సకాలం లో చెల్లిస్తే మరికొంత మందికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని, రైతుల ప్రయోజనాలు, సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీత్యాతండ సర్పంచ్ రాయారపు ఉమారాణి వెంకన్న, సహకార సంఘం డైరెక్టర్ బిక్షం, రైతులు వాంకుడోత్ శ్రీను నాయక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పిటిసి కుటుంబానికి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శ

## కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

**పటాన్ చెరువు ప్రజావాయిస్**

పటాన్చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడిల శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు పరామర్శించారు.శ్రీకాంత్ గౌడ్ తండ్రి గడిల కుమార్ గౌడ్ రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇస్నాపూర్‌లోని శ్రీకాంత్ గౌడ్ నివాసానికి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెళ్లారు. ముందుగా కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శ్రీకాంత్ గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, కుమార్ గౌడ్ మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో అండగా ఉంటామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గడీల కుమార్ గౌడ్ ను పరామర్శించారు. ఇటీవల కుమార్ గౌడ్ తండ్రి గడిల ఈశ్వరయ్య గౌడ్ గారు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## మహనీయుల బాటలో నడుద్దాం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి

**జిన్నారం ప్రజావాయిస్**

మహనీయులు చూపిన బాటలో వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని జిన్నార మున్సిపల్ వైస్ చైర్మన్ వంగవీటి ప్రతాపరెడ్డి అన్నారు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జిన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతి జాతీయత భావన అంత్యోదయ స్ఫూర్తితో సమాజంలోని ప్రతి వ్యక్తికి సంక్షేమమే లక్ష్యంగా జీవితం అంకితం చేసిన మహనీయులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అన్నారు అద్యోదయ భావనతో పేదలు అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆయన ఆశయం సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు జగన్ రెడ్డి కే నర్సింగ్ రావు కౌన్సిలర్లు వెంకటేష్ కుమారస్వామి రాజేందర్ రెడ్డి పల్నాటి శ్రీనివాస్ శ్రీనివాస్ యాదవ్ నేర్పుల వీరేష్ శివరాజు యాదగిరి తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# మహిళలు పోటీ ప్రపంచంలో రాణించాలి

## కాంగ్రెస్ నాయకురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్

## రామేశ్వరం బండలో పారూస్ బ్లూమింగ్ స్టూడియో ప్రారంభం

**పటన్ చెరువు ప్రజావాయిస్**

మహిళలు పోటీ ప్రపంచంలో రాణించాలని పటాన్చెరువు కాంగ్రెస్ నాయకురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు శుక్రవారం పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రామేశ్వరం బండలో నూతనంగా ఏర్పాటు చేసిన "పారూస్ బ్లూమింగ్ స్టూడియో"ను కాంగ్రెస్ నాయకురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకులు ఆమెను, నాయకులను ఘనంగా సన్మానించారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు స్వచ్ఛందంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ ముందుకెళ్లడం మంచి పరిణామమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిహారిక వరప్రసాద్ రెడ్డి లక్ష్మి బల్వంత్ రెడ్డి నాగరాజు , దీననాథ్ , శ్రీకాంత్ యాదవ్ నిర్వాహకులు సురేష్ రామచంద్రారెడ్డి , జంగిరెడ్డి , యువజన నాయకులు దిగంబర్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# హంగూ ఆర్భాటాలకు దూరంగా.. సాంప్రదాయ పద్ధతిలో సిద్ధి వినాయకుడి నిమజ్జనం

**జిన్నారం ప్రజావాయిస్**

సిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎలాంటి హంగు, ఆర్భాటాలకు తావులేకుండా భక్తులు, సంఘం సభ్యులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ఎర్ర చెరువులో గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి వీడ్కోలు పలికారు. నిమజ్జనోత్సవం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేసిన మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులకు సహకరించిన పోలీస్ శాఖ వారికి సిద్ధి వినాయక సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి పల్లకి సేవ

## రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు ప్రజావాయిస్**

పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం సాయంత్రం దేవాలయంలో నిర్వహించిన స్వామివారి పల్లకి సేవ, రథయాత్ర కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . స్వామి వారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాజగోపురాలు పూర్తి చేయడం జరిగిందని.. సాలహారం పనులు త్వరలో పూర్తికానున్నయని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 11 రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు





# అనాసాగరం బడిలో మండల ప్రత్యేక అధికారి తనిఖీలు!

## పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందిస్తున్నాం: మండల అధికారి చలపతి రావు

## పాఠశాలల్లో మెనూ పక్కాగా అమలు కావాలి: డీఐఈవో కె. రవిబాబు

**ప్రజా వాయిస్ ఖమ్మం:**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, అనాసాగరం ప్రాథమిక పాఠశాలను ప్రత్యేక అధికారి, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి కె. రవిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, రోజువారీ మెనూ అమలు తీరుపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల పరిసరాలు, తాగునీటి వసతి, మరుగుదొడ్ల పరిశుభ్రత, కిచెన్ గార్డెన్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల విద్యా ప్రమాణాలను, చదువులో వారి ప్రతిభను పలు ప్రశ్నలు అడిగి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని నిరంతరం అందించాలని అధికారులకు, ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయుడు గోవిందరావు, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



# సహజ వ్యవసాయంతోనే పర్యావరణ పరిరక్షణ,స్థిరమైన అభివృద్ధి

## మిత్రా ఫౌండేషన్ అధ్యక్షులు నిమ్మల రామచంద్రయ్య

**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం**

రైతు ఆరోగ్యం, నేల పరిరక్షణ మరియు పర్యావరణ సమతుల్యత సాధించడమే లక్ష్యంగా గ్రామీణ స్థాయిలో సహజ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని మిత్రా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నిమ్మల రామచంద్రయ్య పిలుపునిచ్చారు.జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలోని ప్రముఖ రైతు ప్రముకరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహిస్తున్న 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నిమ్మల రామచంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వ్యవసాయ విధానాల ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట దిగుబడులు సాధించవచ్చని, ఇది రైతులకు ఆర్థికంగానూ, ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సహజ వ్యవసాయ పద్ధతులు, కూరగాయల సాగు, మోడల్ డెమో ఫార్మ్ నిర్వహణ, సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మరియు రైతులకు అందించాల్సిన సాంకేతిక సూచనలపై ప్రాయోగిక శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. స్థిరమైన జీవనోపాధికి మరియు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పరిసరాలను అందించడానికి సహజ సాగు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పూజ, హార్టికల్చర్ అధికారి కవిత, మండల పశువైద్య అధికారి బాలకృష్ణ, జిల్లా కో-ఆర్డినేటర్ విక్రమ్, బీకీపింగ్ కో-ఆర్డినేటర్ రాజేష్, ప్రతినిధి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

## 36 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పటాన్ చెరువు ప్రజావాయిస్**

పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 83 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 35 లక్షల 30 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్రా బిక్షపతి, శ్రీకాంత్ బాలరాజు, వెంకటేష్, హమీద్, మధు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సిటిజన్ న్యూస్ ఛానల్ సీఈవో రవి కుమార్ కి ఘన సన్మానం

## కార్యాలయాన్ని సందర్శించి అభినందనలు తెలిపిన జర్నలిస్టు మిత్రులు

**ప్రజా వాయిస్.. వనపర్తి**

వనపర్తి జిల్లా కేంద్రం పట్టణ పరిధి గాంధీ చౌక్ లో సిటిజన్ న్యూస్ ఛానల్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా జర్నలిస్ట్ మిత్రులు కనమోని ఆంజనేయులు దుప్పల్లి సురేష్ కుమ్మరి రాము శుక్రవారం సందర్శించారు సీనియర్ జర్నలిస్ట్ సిటిజన్ న్యూస్ ఛానల్ సీఈఓ రవికుమార్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ప్రతినిత్యం అధికారులను నాయకులను ప్రభవితం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిజాని నిర్భయంగా ప్రపంచానికి చూపించి ప్రజల మన్ననలు పొంది సిటిజన్ న్యూస్ ఛానల్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు